నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

పుల్వామా అమరులకు నివాళులు



నవతెలంగాణ-చిట్యాల

ఫిబ్రవరి 14న జమ్మూ శ్రీనగర్ లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన 40 మంది సైనికులకు నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ లోని ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం నివాళు లర్పించారు. వారిని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నమ్ముల ఆనంద కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ఎం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎస్ మాధవి, జుబేదా, కే మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, బి స్వప్న, జె శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

మృతురాల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి



మండలం కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు చట్టంగి లక్ష్మమ్మ అత్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ తల్లి జటంగి లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాడి శ్రీనివాస్ యాదవ్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

డ్రెయినేజీ, సోలార్ లైట్ల సమస్యను పరిష్కరించేందుకు

ప్రతిపాదనలు సమర్పించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, ప్రభుత్వాస్పత్రి తనిఖీ చేసినకలెక్టర్ తనిఖీ తనిఖీ



నవతెలంగాణ-డిండి

గుండ్లపల్లి (డిండి) సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల లో డ్రెయినేజీ సమస్యను, సోలార్ లైట్ల సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. గురువారం కళాశాల ఆవరణలో విద్యార్థినికి పాము కాటు వేయడంతో విషయం తెలుసుకున్న కలెక్టర్ వెంటనే గురువారం రాత్రి 8 గంటలకు డిండి సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల, పాఠశాలను దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి తో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను, వంటగదిని, స్టోర్ రూమ్, తరగతి గదులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనానికి సంబంధించిన వంట సరుకులను తనిఖీ చేశారు. అనంతరం ఇంటర్మీడియట్, 5, 6 తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడి వారి విద్య పరిజ్ఞానాన్ని ప్రశ్నలు వేసి పరీక్షించారు. విద్యార్థినులు బాగా చదువుకోవాలని, సమయాన్ని వృథా చేయవద్దని, విద్య ద్వారానే సమాజంలో మంచి స్థానాన్ని పొందవచ్చని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మంచి జవాబులు ఇచ్చిన విద్యార్థినులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ తనిఖీ లో కళాశాల ప్రిన్సిపల్ శిరీష, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రి తనిఖీ చేసినకలెక్టర్ తనిఖీ

డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినికి పాము కాటు వేయడంతో చికిత్స నిమిత్తం కళాశాల సిబ్బంది విద్యార్థిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళారు. ఆరోగ్య కేంద్రంలో ఎవరు లేకపోవడంతో చేసేది లేక డిండికి 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డిండి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు . కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తాళం వేసి ఉండడంతో, 20 నిమిషాల వరకు ఆరోగ్య కేంద్రం వద్ద వేచివున్నారు. 20 నిమిషాల తర్వాత వాచ్ మెన్ వైద్య ఆరోగ్య కేంద్రానికి రాగా పీహెచ్‌సీలో ఎవరూ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాచ్ మెన్‌ను సర్వీస్ నుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బందికి మెమోలు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి సిబ్బంది ఉన్నారు.

దేవరకొండ ప్రభుత్వాస్పత్రి తనిఖీ

దేవరకొండ :దేవరకొండ ప్రభుత్వాస్పత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి ఓపి, ఇన్ పేషెంట్లు, వివిధ వార్డులను ఆమె పరిశీలించారు. ఆస్పత్రి వైద్యాధికారితో అందిస్తున్న సేవలు,గురువారం నాటి పేషెంట్లు వివరాలు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే పేదలకు సరైన వైద్యం అందించాలని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేసేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. ఆ సంఘం నల్లగొండ డివిజన్ మహాసభ స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు.భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి.ఈ మహాసభల లో దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంకణగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి 1, 28650 కోట్ల ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయకరణ భావజాలను తెప్పించడం కోసం బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. .ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు సలీం, నాయకులు దండంపల్లి సత్తయ్య, అశోక్ రెడ్డి,నలపరాజు సైదులు,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుంచం,కావ్య, స్పందన సిరి, కిరణ్ సైఫ్, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు

న్యాయవాదులు విధుల బహిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

రంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా న్యాయమూర్తి, న్యాయవాదులపై నిందితుడు జరిపిన దాడికి నిరసనగా శుక్రవారం నకిరేకల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య మట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కోర్టు ఆవరణలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంగ సైదులు, న్యాయవాదులు పులి పాపయ్య, వి. నర్సిరెడ్డి, పి మురళీకృష్ణ, బి. ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

సేవలాల్ జయంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంత్ సేవలాల్ 286వ జయంతి కార్యక్రమం శుక్రవారం మిర్యాలగూడలో జరగనున్నదని బంజారా సోదర,సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంత్ సేవలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు బంజారా సంఘం నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్,మాజీ ఎంపీపీ నందిని రవితేజ, చిట్టిబాబు నాయక్,నాగు నాయక్, సిద్దు నాయక్,మాలోత్ దశరథ్ నాయక్ లు కోరారు.శుక్రవారం జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరుతూ ఎఫ్‌సీఐ హమాలీలు, రైల్వే హమాలీలు, వేర్ హౌసింగ్ హమాలీలను కలిసి కోరారు.బంజారాలు అత్యంత వైభవంగా వైభవంగా జరిపే ఉత్సవాలకు ప్రతి ఇంటి నుండి కుటుంబ సమేతంగా తరలి రావాలని కోరారు.మిర్యాలగూడలోని ఎంపీడీఓ కార్యాలయం నుండి ఎస్ఎస్పి క్యాంప్ బంజారా భవన్ వరకు ర్యాలీ , అనంతరం మహా భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాం నాయక్,,లింగానాయక్, మక్ల నాయక్,జవహర్ నాయక్,లాలు నాయక్,బిచ్య నాయక్,భాగ్య నాయక్,శ్రీను నాయక్,రామారావు,తదితరులు పాల్గొన్నారు.



ఆశాలకు క్షయ వ్యాధి ఇన్‌స్పెక్షన్ పరీక్ష

నవతెలంగాణ-నకిరేకల్

ఒగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యోగస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలకు క్షయ వ్యాధి ఇన్‌స్పెక్షన్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యోగస్వీ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై ఉండే ఆశాలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో ఓగోడు విస్తరణ అధికారి విశ్వనాధుల నరసింహ చారి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ (టిబి) యాసారపు రామ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, ఏఎన్ఎం లు విజయలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.



గోగుల నరసింహ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు చెందిన గోగుల నరసింహ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెరబస్తీకి చెందిన గోగుల నర్సింహ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైదరవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా సింగిల్‌విండో మాజీ చైర్మెన్ వీర్లపాటి జానయ్య సతీమణి వీర్లపాటి కౌసల్య ఇటీవల మృతి చెందింది. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వంద శాతం ఓటు హక్కుతో చరిత్ర సృష్టించాలి

- ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రేపటి పౌరులను తీర్చిదిద్ది సమాజానికి దిక్సూచిగా ఉన్న ఉపాధ్యాయులు అధ్యాపకులు, పట్టభద్రులకు జరిగే ఎన్నికలలో వందకు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో చరిత్ర సృష్టించాలని, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయచైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నల్లగొండలోని డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకున్నవారు, మేధావులు ఎంత పని ఉన్నా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని సాధారణ ఓటర్లకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. అభ్యర్థులు ఎవరూ నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేయాలని, ఓటు ను ఎట్టి పరిస్థితుల్లో వృథా చేయవద్దని తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కి ఓటర్ చైతన్యం పై కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. టీచర్స్ నియోజకవర్గం ఎన్నికలపై ఓటర్లతో చర్చావేదిక నిర్వహిస్తామని, గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఓటర్లకు సెమినార్ నిర్వహిస్తామని తెలిపారు. నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. మీడియా మిత్రులు 100 శాతం పోలింగ్ నమోదుకు పూర్తి సహకారం అందించాలని కోరారు .ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో తాజాగా జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో వంద శాతం ఓటింగ్ నమోదుకు, పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు విశేషంగా కృషి చేసినందుకు ఇటీవల గవర్నర్ పురస్కారం అందుకున్న జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశర్ల సత్యనారాయణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఓఎస్డీ ప్రొ.అంజిరెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తొకల సుధారాణి, డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ డా.అంతటి శ్రీనివాస్, మాధగోని భిక్షపతిగౌడ్, సమాచార పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు తాళ్ల నిరంజన్, రేఖ్యానాయక్, కట్ట శ్రీనివాస్, మెట్టు మధు, శ్రీకాంత్, మహేష్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో రైతులకు సరిపడా యూరియా నిల్వలు

- జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్



నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో గల ఎన్‌డీసీఎంఎస్, కేకే ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని పీఏసీఎస్‌లలో, ఎన్‌డీసీ ఎంఎస్‌లలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని అన్నారు. సోమ, మంగళవారాల్లో రెండు ర్యాక్స్ రావడంతోపాటు ఈనెలలో మరో పదివేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందన్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు రైతులు యూరియాను వాడుకోవాలన్నారు. అధికంగా యూరియా వాడినట్లయితే పంటపొలాల్లో చీడపీడలు అధికమై అగ్గి తెగులు,కాండంలో పురుగులు అధికంగా వచ్చి పంట పొలాలు దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏవో ధీరావత్ సైదానాయక్, రైతులు శేఖర్‌రెడ్డి, హరిబాబు,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సగర శంఖారావాన్ని విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-చండూరు

తెలంగాణ రాష్ట్ర సగర సంఘం, నాగర్ కర్నూలు జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో ఈ నెల16న ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం జెడ్పీ గ్రౌండ్లో సగర శంఖారావానికి నల్లగొండ జిల్లా నుండి సగరులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన జాతి హక్కుల కోసం, ప్రతి సగరుడు పోరాటం చేయవలసిన అవసరం వున్నదని అన్నారు.బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చాల్సిన అవసరం ఉంది. 50 సంవత్సరాలు నిండిన ప్రతి సగరునికి పింఛన్ అందించాలన్నారు. సగర ఫెడరేషన్ ను సగర కార్పొరేషన్ గా మార్చి ఆర్థికంగా వెనుకబడిన ప్రతి సగరునికి ఆర్థికంగా చేయూత నివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్, సగర సంఘం సీనియర్ నాయకులు కల్లేట్ల పెద్ద మారయ్య సాగర్, కొలుగూరి రామకృష్ణ, నేర్లకంటి సుధాకర్, పెండెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకుల సేవలు ప్రశంసనీయం



నవతెలంగాణ-నకిరేకల్

గ్రామీణ బ్యాంకుల సేవలు ప్రశంసనీయమని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య పేర్కొన్నారు. కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్థానిక తిప్పర్తి రోడ్డులో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకులో శుక్రవారం నిర్వహించిన ప్రభుత్వ రంగ బ్యాంకులు పై అవగాహన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రజల డబ్బుకు పూర్తి భద్రత కల్పిస్తూ హేతుబద్ధమైన వడ్డీ చెల్లిస్తూ ఖాతాదారుల అవసరాలను తీరుస్తూ మార్కెట్ లో కన్నా తక్కువ వడ్డీ రుణాలు దేశ ఆర్థిక అభివృద్ధికి తమ వంతుగా దోహదపడుతున్నాయన్నారు.. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జి.రాము, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస చారి, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ అధికారులకు చిక్కిన సర్వేయర్

- రూ.12వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం



నవతెలంగాణ-మర్రిగూడ

సర్వేయర్ 12వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తహసీల్దార్ కార్యాలయంలో లావుడి రవి అవుట్సోర్సింగ్ విభాగంలో కమ్యూనిటీ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మండలంలోని సరంపేట గ్రామంలోని సర్వేనెంబర్:366 లో ఉన్న వ్యవసాయ భూమిని సర్వే చేయడానికి సర్వేయర్ ఓ రైతు నుండి 15 వేల రూపాయలు డిమాండ్ చేశారు.ఆ రైతు 12 వేలు ఇస్తానని చెప్పడంతో దానికి అంగీకరించాడు.ఈ విషయంపై ఆ రైతు జిల్లా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.ఏసీబీ అధికారుల సూచన మేరకు ఆ రైతు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ రవికి 12 వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకొని,సర్వేయర్ పై కేసు నమోదు చేసి, హైదరాబాద్ నాంపల్లి ఏసీబీ కోర్టుకు తరలించారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

14 నెలలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన పనులు అసంపూర్తిగా నిలిచి పోవడం వల్ల దుమ్ము దూళితో ప్రజలు పలు ,ఆరోగ్యపరమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వ్యవహరించి కరెంటు స్తంభాలు కూడా తొలగించకుండా నిలిపివేశారని ఆరోపిస్తూ కరెంటు స్తంభాలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు వెంపటి శీను మాట్లాడుతూ ఆలస్యం చేయకుండా రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు మేడ బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ దుకాణదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. టీడీపీ నాయకులు చింత లక్ష్మణ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శ్రీధర్ మాజీ సర్పంచ్ మల్లెబోయిన సైదులు ,బీఆర్ఎస్ నాయకులు దోసపాటి విష్ణు పుల్లెంల వెంకట్ , సీపీఐ(ఎం) నాయకులు ఆమనిగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్ ,మిర్యాల రాములు ,బీజేపీ నాయకులు పాల్వాయి భాస్కరరావు, మునుకుంట్ల గణేష్ ,నడింపల్లి శ్రావణ్, టీడీపీనాయకులు లింగాల యాదయ్య, చెన్నారపు సత్తయ్య, బొబ్బలి మల్లేష్ ,అల్లే పరమేష్ ,కంభంపాటి రాములు, వడ్డేపల్లి నాగరాజు ,మంద రవి, తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకుని చేతులు నరకడం దుర్మార్గపు చర్య

- కులోన్మాధులను కఠినంగా శిక్షించాలి
- 10 కోట్ల పరిహారం అందించాలి
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-క్లాక్‌టవర్

తమిళనాడు రాష్ట్రం శివగంగా జిల్లాలో దళిత యువకుడు అయ్యస్వామి బుల్లెట్ బైకును కొనుగోలు చేసి నడుపుతుంటే జీర్ణించుకోలేని అగ్రవర్ణ ఆధిపత్య యువకులు పాశవికంగా ఆ యువకుని రెండు చేతులను నరకడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా దళితులను ఇంకా మనుషులుగా చూడడం లేదన్నారు ఈ వివక్షను రూపుమాలపాల్సిన పాలకులే పెంచి పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ దేశంలో మోడీ మతోన్మాదాన్ని తీవ్రంగా పెంచి పోషిస్తున్నాడని మోడి మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత దళితులపై దాడులు తీవ్రమయ్యాయని పేర్కొన్నారు. మన్మధర్మ శాస్త్రం సూచించిన వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నాడని పేర్కొన్నారు. ఉత్తర భారత దేశంలో దళితులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి అన్నారు. అదేవిధమైన పరంపరను కొనసాగించడానికి దక్షిణ భారతదేశంలో బీజాలు వేస్తున్నారని తెలిపారు. మతపరమైన దాడులపై స్పందించినంత వేగంగా కులోన్మాద దాడులపై ఈ పాలకులు స్పందించడం లేదన్నారు.బుల్లెట్ బైక్ పై తిరిగి అర్హత ఈ దేశంలో దళితులకు లేదా అని ప్రశ్నించారు.భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు దళితులకు వర్తించవా అన్నారు.దళిత యువకుని చేతులు నరికిన ఆధిపత్య వర్గాల యువకులను ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి 45 రోజుల్లో కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు న్యాయవ్యవస్థ త్వరితగతిన శిక్షల విధించకపోవడంతోనే దళితులపై ఆధిపత్య కులాలు మరింత పెట్రేగిపోతున్నాయని పేర్కొన్నారు. సమసమానత్వాన్ని నెలకొల్పాల్సిన పాలకులు అసమానత్వలను సృష్టిస్తున్నారని ఆధునిక ప్రజాస్వామ్య సమాజంలో ఈ వివక్షలు మంచిది కాదని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
శనివారం | ఫిబ్రవరి 15, 2025 | www.navatelangana.com

నృసింహుని హుండీ ఆదాయం రూ.13 లక్షల 8 వేలు



నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహుని హుండీల ఆదాయం రూ.13 లక్షల 8 వేలు వచ్చినట్టు అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, చెన్నూరి విజయకుమార్, కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్‌లు తెలిపారు. ఈవిషయమై వారు వెల్లడించిన వివరాల ప్రకారం శుక్రవారం హుండీల లెక్కింపు జరిగిందన్నారు. 22 నవంబర్ 2024 నుండి 13 ఫిబ్రవరి 2025 వరకు చోట్ల ఏర్పాటుచేసిన హుండీల ఆదాయం రూ.13 లక్షల 8వేల 802 వచ్చాయన్నారు. కొబ్బరి చిప్పల సేకరణ వేలం ద్వారా రూ.2 లక్షల 45 వేలు వచ్చాయని కొబ్బరి చిప్పల సేకరణ వేలం పలనాడు జిల్లా తంగేడకు చెందిన బి.అంజిరెడ్డి దక్కించుకున్నారన్నారు. ఈసేకరణ ఏడాది పాటు ఉంటుందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ సహాయ కమిషనర్ భాస్కర్ పర్యవేక్షణలో జరిగిందన్నారు.

పెద్దగట్టు జాతరకు 60 ప్రత్యేక బస్సులు

- టీజీఎస్ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో రెండేండ్లకు ఒకసారి జరిగే రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దగట్టు జాతర ఈ నెల 16న ప్రారంభమై 20 వరకు జాతర కొనసాగనుందని తెలిపారు. లింగమంతుల స్వామి వారి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. సూర్యాపేట నుండి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 అని పేర్కొన్నారు. జాతరకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖవంతమని పేర్కొన్నారు.

పొట్ట దశలో ఎండుతున్న పొలాలు

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- పశువులకు మేతగా మారుతున్న పంట పొలాలు
- తీవ్ర ఆందోళనలో రైతులు



నవతెలంగాణ-మునగాల

వేసవి కాలం రాక ముందే భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. ఈ ఏడాది జనవరి నాల్గవ వారం నుంచే నీటి ఎద్దడి మొదలైంది. మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాల్లో ఇప్పటికే కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎండలు పెరగటంతో నీటి వినియోగం బాగా పెరిగిపోయింది. యాసంగిలో సాగుచేసిన పంట పొలాలకు ప్రస్తుతం నీటి అవసరం బాగా పెరిగింది. పొలాలు మంచి పొట్టదశలో వున్నాయి. నవంబర్, డిసెంబర్, జనవరి మూడో వారం వరకు శీతాకాలం కావటంతో వాతావరణం చల్లబడి వుంది. ఆ సమయంలో సాగు చేసిన పొలాలు బోర్ల కింద అటో ఇటో నీళ్ల పారాయి. గత రెండు మూడు వారాలుగా ఎండలు ముదిరి పోవటం పంట పొలాలు నీరు లాగుతున్నాయి. రోజు రోజుకు నీటి అవసరాలు పెరిగిపోవటంతో బోర్లలో నీరు తగ్గి పోయాయి. వ్యవసాయ బోర్లు ఆగాగి పోస్తున్నాయి. మరి కొన్ని బోర్లు అసలు ఎండేపోయాయని రైతులు మొత్తుకుంటున్నారు. గత ఆగష్టులో కురిసన వర్షాలకు చెర్వులు, కుంటలు నిండాయి. ప్రస్తుతం చెర్వులు బిక్కి పోవటంతో సాగు బోర్లు కూడా ఎండి పోయాయి.

భూగర్భ నీటి మట్టాలు భారీగా పడిపోయాయి. గత ఏడాది జనవరి నెలలో 5.88 మీటర్లకు పడిపోగా.. ఈ ఏడాది జనవరి నెలలో 5.24మీటర్లకు పడిపోయాయి. వేసవి కాలంలో జలాలు ఇంకా ఇంకిపోయే అవకాశాలున్నాయి. మండలంలోని 11 రెవెన్యూ గ్రామాల పరధిలో సుమారు 9వేల వ్యవసాయ కనెక్షన్లు వున్నాయి. నాన్ ఆయకట్టు గ్రామాల్లోనే బోరు బావుల కింద వ్యవసాయం అధికంగా వుంది. ఈ యాసంగిలో నేలమర్రి, తాడువాయి, ఎస్ఎం.పేట, మాధవరం, రేపాల, కలకోవ రెవెన్యూల పరధిలో ఎస్సారెస్పీ, బోర్లు, చెర్వుల కింద సుమారు 4 వేల ఎకరాల్లో పంటలు సాగైనట్లు సమాచారం. ఈ గ్రామాల్లో సాగు చేసిన పంటల పరిస్థితి పశ్నార్థకంగా మారింది. ఇప్పటికే సాగు చేసిన వందలాది ఎకరాల వరి పంటలు ఎండి పోతున్నాయి. చేసేది ఎమి లేక రైతులు పశువులు మేకలు మేపుతున్నారు. ఎండి పోయిన పొలాలను కాపాడుకు నేందుకు వేలకు వేలు ఖర్చు చేసి కొత్తగా బోర్లు వేసుకుంటున్నారు. నేలమర్రి, నూర్జాన్ పేట, ఈదులవాగు తండా, మొర్సకుంట తండాల్లో చేసిన పొలాలు చేతి కొచ్చే పరిస్థితి కనిపించటం లేదు.

నర్సింహుల గూడెం గ్రామంలో ఎస్.కె. హిమామ్‌కు చెందిన మూడున్నర ఎకరాలు. జూలకంటి కొండా రెడ్డి పొలం రెండున్నర ఎకరాలు. బొంత సైదిరెడ్డి పొలం మూడెకరాల నీరు లేక ఎండుముఖం పట్టిందని తెలిపారు. వేలకు వేలు పెట్టుబడులు పెట్టి రైతులు దివాళా తీసే రోజులు దాపురించాయి. బిర్రు పొట్టదశలో వున్న సమయంలోనే పొలాలు ఎండి పోవటంతో రైతులు కంటతడి పెడుతున్నారు. శ్రీ రాంసాగర్ నీరు రాని కారణంగానే తమ పొలాలు నిలువునా ఎండిపో తున్నాయని రైతులు మండి పడుతున్నారు. ఈ వేసంగిలో తమ గ్రామాలకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి విడుదలలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాల్వకు తగినన్ని క్యూసెక్కుల నీరు సరఫరా కావటం లేదన్నారు. చాలీచాలని నీరు వదలడంతో కాల్వ చివరి భూములకు నీరందటం లేదని నర్సింహుల గూడెం గ్రామానికి చెం దిన రైతు జూలకంటి కొండారెడ్డి తెలిపారు. కనీసం చెర్వులైనా నింపితే ఈ నీటి కరువు వుండేది కాదన్నారు. ఇంకా రేపాల. విజయ రాఘవాపురం, కలకోవ, జగన్నాధపురం, మాధవరం, తాడువాయి, వెంకట్రాపురంలో కూడా బోరు బావుల కింద పొలాలు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. వేలాది రూపాయల అప్పు లు చేసి పంటలు సాగు చేసి చివ రకు అప్పుల పాలైయ్యామని రైతులు పెర్కొంటున్నారు. మార్చి నెలాఖరు వరకు పంటలకు నీరు అవసరం వుంటుందన్నారు. కనీసం చివరి దశలో నైనా కాల్వకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని బాధిత రైతులు కోరుతున్నారు.

రెండున్నర ఎకరాలు ఎండుతోంది



భూగర్భజలాలు అడుగంటి బోర్లు తగ్గిపోస్తున్నాయి. ప్రస్తుతం రెండున్నర ఎకరాలు ఎండుతోంది. రాను రాను వున్నపొలం కూడా ఎండి పోయో ప్రమాదం వుంది. కాల్వ ద్వారా చెర్వులు నింపితే బాగుండేది. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే నీటిని విడుదల చేసి చెర్వులు నింపాలి.

-జూలకంటి కొండారెడ్డి (రైతు- నర్సింహుల గూడెం)

చేతకందవచ్చిన పంటలను కాపాడాలి



తక్షణమే ఎస్సారెస్పీకి పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి చేతికందవచ్చిన పంటలను కాపాడాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. కాల్వకు సరిపడా నీరు వదలక పోవటంతో చివరి భూములకు నీరందటం లేదని తెలిపారు. ఎస్సారెస్పీ నీటిపై ఆశలు పెట్టుకొని రైతులు పంటలు సాగు చేశారని చెప్పారు. తీరా పొట్టదశలో వున్న పొలాలు దారుణంగా ఎండిపోతున్నాయని అన్నారు. వారబంధి కాకుండా పంటలు చేతి కొచ్చే వరకు నిరంతరంగా నీటిని విడుదల చేయాలని సూచించారు.

- దేవరం వెంకట రెడ్డి (రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు)



నీటి కోసం రైతుల నిరీక్షణ

తీవ్ర ఆందోళనలో రైతాంగం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

ఎస్సారెస్పీ ద్వారా యాసంగి పంటకు కాల్వల ద్వారా నీటిని విడుదల వారీగా విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో ఎస్సారెస్పీ కాలువ పరిధిలోని ఆత్మకూర్(ఎస్), చివ్వెంల, మోతె, నడిగూడెం, మునగాల మండలాలకు చెందిన వేలాదిమంది రైతులు యాసంగి వరి పంటను తమకున్న బోర్లు, బావులు, చెరువులు ఉపయోగించుకొని వరి సాగు చేశారు. సాగు చేసిన నాటి నుండి ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు పోయకపోవడం, బావులు ఎండిపోవడం, చెరువులో నీళ్లు తగ్గటంతో రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయి. సగటున ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది. పెట్టిన పెట్టుబడి పెట్టుబడి నష్టపోయి రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపరించే ప్రమాదం ఉన్నది. ప్రభుత్వం ఎస్సారెస్పీ ద్వారా పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తే రైతుల పంట పొలాలు కాపాడి అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.



ఎకరాకు రూ.30వేలు పెట్టుబడి పెట్టాము: బండి నర్సయ్య (రైతు ఏపూరు)

ఈ సంవత్సరం యాసంగి వరి పొలాన్ని సాగు చేశాము. దీనికి పెట్టుబడి 30 వేలు పెట్టాము. కాలువ ద్వారా నీళ్లు రాకపోతే పెట్టిన పెట్టుబడి వృధా అవుతుంది. తెచ్చిన అప్పు తీరక తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది. నీటిని వదిలి మమ్మల్ని ఆదుకోవాలి.

పూర్తిస్థాయిలో నీళ్లను విడుదల చేయాలి: రైతు సంఘం మండల కార్యదర్శి సోమిరెడ్డి దామోదర్ రెడ్డి



ఎస్సారెస్పీ కాల్వ ద్వారా పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి చివరి భూములకు నీటిని అందించాలి. బోర్లు, బావులు అడుగంటడంతో భూగర్భ జలాలు తగ్గిపోయాయి. మోటార్లు పోసే పరిస్థితి లేదు. ప్రభుత్వం తక్షణమే నీటిని విడుదల చేయాలి.



నీటిని విడుదల చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తాం: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని కాపాడకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని ఉధృతం చేస్తాం. ప్రభుత్వం విడతల వారీగా కాకుండా పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి, చివరి భూములకు నీరు అందేలా చర్యలు చేపట్టాలి. గత ప్రభుత్వ హయాంలో కూడా రైతులు తీవ్ర ఇబ్బందులు నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయనియెడల రైతాంగాన్ని సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తాం.



మాకిచ్చిన భూములు.. మాకే సొంతం

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నేరేడుచర్ల మండలం, ఫత్తేపురం గ్రామంలో 70 ఏండ్ల క్రితం దళితులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు, భూములపై తమకే హక్కులు ఉన్నాయంటూ ఆ భూములను దానం చేసిన అబ్బు ఆ గ్రామంలో దొరగా పేరుపొందినటువంటి పరిసర కేశవరావు మనవడు రాధాకృష్ణ కోర్టు ద్వారా స్టే తీసుకురావడం అన్యాయమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అన్నారు. శుక్రవారం పత్తేపురం గ్రామ దళితులు బలహీన వర్గాలు మా భూములు తమ ఇల్లు పోతాయని ఆందోళనతో ఎమ్మార్పీఎస్, కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అడిషనల్ కలెక్టర్ రాంబాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫత్తేపురం గ్రామంలోని సర్వేనెంబర్ 258, 249లలో హరిసుర కేశవరావు అనే దొరకు సంబంధించి భూములు ఆనాడు దళితులు, బలహీన వర్గాల వారికి వెట్టి చాకిరీ, సేవ చేసినందుకు సుమారు 27 ఎకరాల్లో ఇళ్ల స్థలాలకు, వ్యవసాయం సాగుకు భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. నాటినుండి దళితులు కేశవరావు ఇచ్చినటువంటి స్థలంలో ఎన్టీఆర్ హయాం నుండి రాజశేఖర్ రెడ్డి హయాం వరకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. దళితులు నిర్మించుకున్న ఇండ్లకు గ్రామపంచాయతీ రికార్డులు పేర్లు నమోదు చేసుకొని ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నారని తెలిపారు. కేశవరావుకు సంబంధించి వారి కుటుంబ సభ్యులలో ఒకరైన మూడో తరంకు చెందిన రాధాకృష్ణ అనే వ్యక్తి ప్రస్తుతం ఆ భూములు తమ కుటుంబ సభ్యుల పేరు మీద ధరణిలో ఉన్నాయని అక్కస్సుతో కోర్టుకెళ్లి స్టే తీసుకువచ్చి దళితులను బలహీన వర్గాలను ఆ భూమి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నం చేయడం అన్యాయమని అన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి ఏళ్ల తరబడి భూములు కబ్జా కలిగి సాగు చేసుకుని జీవిస్తున్న వారికే ఆ భూములు దక్కే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా ఇండ్ల స్థలాలు పేదలకు చేందే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల దళితులను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు ఎడవెల్లి అరుణ్ ఫతేపురం గ్రామ దళితులు మచ్చ గోపాల్, వీరబాబు, మహేష్, లక్ష్మణ్, వెంకన్న, ప్రదీప్, వెంకటేష్, సైదులు సందీప్, కమలమ్మ, బిక్షమమ్మ, దుర్గమ్మ, సునీత, నాగమ్మ, గీత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేసిన బడ్జెట్

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల జేబులు కొట్టి పెద్దలకు లబ్ధి చేకూరుస్తూ రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేసిన విధంగా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శుక్రవారం హుజూర్నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వారి స్వలాభాల కోసం, పార్టీ ప్రయోజనాల కోసం మాత్రమే పాలన సాగిస్తూ ప్రజల మధ్య వర్గ విభేదాలు సృష్టిస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. బీహార్, ఢిల్లీ వంటి రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి వారి రాజకీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఈ బడ్జెట్ ద్వారా ప్రయత్నించారన్నారు. బడ్జెట్ లో ఎంతో ముఖ్యమైన వ్యవసాయ రంగానికి గతం కంటే నిధుల కేటాయింపు తగ్గించి సదరు రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ రూపొందించడం దారుణం అన్నారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా 80 కోట్ల మంది ప్రజలు ఐదు కేజీల ప్రభుత్వ బియ్యం అందుకుంటున్నారని లెక్కలు చెప్పడం సిగ్గుచేటన్నారు .దేశ ప్రజలు ఎవరికి వారుగా స్వతంత్రంగా జీవనం సాగించేందుకు కావలసిన వనరులను ఏర్పాటు చేయాల్సిన పాలకులు సంక్షేమ పథకాలను ఎరగావేస్తూ సోమరిపోతులుగా తయారు చేయడం దారుణం అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మంట పెట్టి నేటి వరకు ఒక్కసారి కూడా ప్రధానమంత్రి సదరు రాష్ట్రాన్ని పర్యటించకుండా వారి ప్రయోజనం కోసం రాష్ట్రపతి పాలన విధించారని విమర్శించారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, ఏబిసిడి వర్గీకరణ విషయంలో కేవలం శాసన సభలో చర్చ మాత్రమే జరపకుండా అఖిలపక్షాన్ని పిలిచి సమావేశం నిర్వహించాలని కోరారు. శాసనసభలో అన్ని పార్టీలు , వివిధ సామాజిక వర్గాలకు తమ అభిప్రాయాన్ని తెలిపే అవకాశం ఉండదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇట్టి విషయాలను పరిష్కరించి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పి. హుస్సేన్, వట్టెపు సైదులు ,నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు, మురళి, వెంకటనారాయణ ,వెంకన్న, వీరమల్లు, శంబయ్య, సైదా, మీరా, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



పెద్దగట్టు జాతర నిర్వహణకు సర్వం సిద్ధం

- ఫిబ్రవరి 16 నుండి 20 వరకు పెద్దగట్టు జాతర
- అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహణలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవ తెలంగాణ-చివ్వెంల

తెలంగాణలో రెండవ అతిపెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన దురాజ్ పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16 నుండి 20 వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. శుక్రవారం పెద్దగట్టుపై జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ గతంలో కంటే భక్తులు అధికంగా జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా ఏర్పాట్లను చేశామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు రెండువేల మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అలాగే ప్రత్యేకంగా వందమందితో షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతర పరిసర ప్రాంతాలలో మొత్తం 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు.

దేవాదాయశాఖ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించడం జరిగిందని షిఫ్టుకు 30 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో 90 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఐదు రోజులపాటు పనిచేస్తారని తెలిపారు. మిషన్ భగీరథ ప్రధాన పైప్ ద్వారా భక్తులకు త్రాగునీరు అందింస్తామని, ఇందులో భాగంగా గుట్ట కింది భాగంలో 20వేల లీటర్ల, గుట్టపై ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేసి నీటిని అందిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం గుట్ట పరిసర ప్రాంతాలలో 25 చోట్ల నల్లాలను, 12 చోట్ల టబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 8 చోట్ల ప్రధమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 24 మంది డాక్టర్లతో పాటు 190 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని, మూడు అంబులెన్సును అందుబాటులో ఉంచామని తెలిపారు.


భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రవాణా శాఖ ఆర్టీసీ ఆధ్వర్యంలో 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 200 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. గుట్ట వద్ద మూడు అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే సూర్యాపేట ఆర్డిఓ, జాతర నోడల్ అధికారి వేణుమాధవ్ కు సమాచారం అందించాలని తెలిపారు. సమావేశ అనంతరం అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు .ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, సిపిఓ ఎల్ కిషన్, జిల్లా వైద్యాధికారి కోటాచలం, సూర్యాపేట డిఎస్పి రవి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ లు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, దేవాలయ ఈవో కుశలవయ్య, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, గ్రిడ్‌ఈ ఈ కర్ణాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి పాలరాజ్,ఎడిఈ రాములు నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి యజ్ఞ నారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో అమర జవాన్‌ల త్యాగం మరువలేనిది



నవతెలంగాణ-సూర్యాపేట

దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు వెలకట్టలేనివని సూర్యాపేట పట్టణ ఎస్ఐ వాసా ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీర జవాన్ల సంస్మరణార్థం కొవ్వొత్తులతో తెలంగాణ ఎక్స్ సెంట్రల్ ఆర్మ్ డ్ ఫోర్స్ పర్సనల్ వెల్ఫేర్ అసోసియేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం కల్నల్ సంతోష్ బాబు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదులు భీకర దాడికి తెగబడ్డారని అన్నారు. ఈ ఘటనలో 40 మంది జవానులు అమరులయ్యారని పేర్కొన్నారు. వీరమరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఏపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎల్ఎన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ జెపి యాదయ్య, జనరల్ సెక్రెటరీ పి.చంద్రయ్య, మాజీ సైనికులు సిహెచ్. జయరాజ్, షేక్ అబ్దుల్ ఖాదర్, ఏ. నాగయ్య ఏఎస్ఐ వి.ముత్తయ్య కె.వీరస్వామి, కె.జానయ్య, ఎమ్ఎల్ఎన్ రెడ్డి, ఇమ్మడి సోమయ్య, డి.నాగులు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు వెంపటి రవితేజ,యమా సంతోష్, పబ్బతి వేణుమాధవ్, బికుమల కృష్ణ, గుమ్మడవెల్లి శ్యామ్, మైలవరపు సతీష్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట షీ టీమ్స్ మహిళా ఎస్సై నీలిమ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు నమోదు చేయొద్దని పేర్కొన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056కి సమాచారం ఇచ్చినట్లయితే వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, బోధన సిబ్బంది, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య షీ టీమ్స్ ఏఎస్ఐ సాలయ్య, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున పాల్గొన్నారు.

గ్రంథాలయ ఏర్పాటుకి సహకరించాలి

నవతెలంగాణ-చింతలపాలెం



మండల కేంద్రంలో గ్రంథాలయ ఏర్పాటుకి సహకరించాలని అంజని (చెట్టినాడు) సిమెంట్ పరిశ్రమ హెచ్ఆర్ నారిబాబు రెడ్డి వినతి పత్రం అందజేశారని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మెన్ ఎన్ నాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు కొరకు ఆంజని సిమెంట్ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందని, ఫ్యాక్టరీ యాజమాన్యం హెచ్ఆర్ సూరిబాబురెడ్డి గ్రంథాలయం విషయంలో సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కమిటీ సభ్యులు శ్రీకాంత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం

నవతెలంగాణ-చింతలపాలెం



రెండు లీటర్ల నాటు సారా స్వాధీన పరుచూకున్నట్టు ఎస్సై అంతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం సమయంలో చింత్రియాల గ్రామంలో నాటు సారాయి అమ్ముతున్నారని సమాచారం రావడంతో చింతలపాలెం పోలీసు సిబ్బందితో కలిసి చింత్రియాల గ్రామం వెళ్లి గూగులోతు విజయ భర్త పేరు వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లగా, ఆమె ఇంటి వెనక రెండు లీటర్ల సారాయి దాచిపెట్టి, పోలీసు వారిని చూసి పారిపోతుండగా ఆమెని పట్టుకొని ఆమె దాచిపెట్టిన రెండు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇంకేవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 19న నియోజకవర్గ కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గం పరిధిలోని గిరిజనులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షులుగా ఆంగోత్ సోమ్లా నాయక్, ఉపాధ్యక్షులుగా కాలు నాయక్, గుగులోతు రాజారాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ కృష్ణ నాయక్, బానోత్ శ్రీను నాయక్, కోశాధికారిగా లాకావత్ నరసింహ నాయక్, గౌరవ అధ్యక్షులుగా ధారావత్ జమ్మిలాల్, లాకవత్ వెంకన్న, గుగులోతు కాల్ రామ్, గుగులోతు ఈరోజి, శ్రీనులను ఎన్నుకున్నారు.

టాలెంట్ టెస్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జనని స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఆలేరు పట్టణంలోని వీఆర్ జూనియర్ కాలేజీ కేంద్రంగా 22 తేదీన 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల టాలెంట్‌ను వెలికితీసేలా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్-2025 పరీక్ష బ్రోచర్‌ను శుక్రవారం కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్‌టెస్ట్ కన్వీనర్ కమలాకర్, జననీసంస్థ అధ్యక్షులు మైదం భాస్కర్, చందు, పేరపుఆనంద్, మద్దూరి శ్రీకాంత్, జూకంటి సంపత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కనకదుర్గ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ కుటుంబసమేతంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజయవాడ లో శ్రీ కనకదుర్గ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయఅర్చకులు భిక్షమయ్యగౌడ్ దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, సమీప బంధువులు పాల్గొన్నారు.



గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాకకేంద్రం, భువనగిరిఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ విద్యార్థినుల వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా భాగస్వామ్య విశ్లేషణాత్మక కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు సహజ వనరులు- వాటి వినియోగం, మౌలిక సదుపాయాలు, పంటలు, పరిస్థితులు, సమస్యలు-సాధ్యమైన పరిష్కారాలు మొదలగుఅంశాలను గ్రామస్తులు, రైతులు, అధికారుల భాగస్వామ్యంతో తెలుసుకొని గ్రామ సామాజికపటం, చపాతీపటం, సమస్యల పరిష్కార చెట్టు, కాలక్రమం, ప్రాధాన్యత ర్యాంకింగ్, కాలానుగుణ విశ్లేషణపటాల ద్వారా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు శివాని, సాయి నిఖిల, సాయిమౌనిక, వైష్ణవి, సుష్మిత వివరించారు. అనంతరం బొల్లెపల్లి గ్రామ వ్యవసాయ విద్యార్థినులు వరిలో అధిక దిగుబడికి పాటిం చాల్సిన మెళకువలను రైతులకు, గ్రామస్తులకు శిక్షణా కార్యక్రమం ద్వారా వివరించారు. ఏరువాక కేంద్రం ప్రధానశాస్త్రవేత్త డా. బి.అనిల్‌కుమార్, శాస్త్రవేత్త మధుశేఖర్, గ్రామ అభ్యుదయ రైతులు - వెంకటిరెడ్డి,రమేష్,మల్లేష్, పెంటయ్య, ఐలయ్య మొదలగు పాల్గొన్నారు.



నీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 17,18వ తేదీల్లో కొండపాక పంపింగ్‌స్టేషన్ వద్ద నిర్వహణ నిమిత్తం మరమ్మతులు చేపడుతున్న సందర్భంగా భువనగిరి పట్టణంలో పైన తెలిపిన తేదీలలో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు శుక్రవారం తెలిపారు.ప్రజలంతా విషయాన్ని గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

చిన్న కొండూరులో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.బాల బాలికలు ఉపాధ్యాయులుగా ప్రభుత్వ అధికారులుగా తమ పాత్రలను వేశారు. కలెక్టర్‌గా జీ.వరలక్ష్మి, డీఈఓగా వరుణ్‌కుమార్, విద్యాశాఖమంత్రిగా మనోజ్‌కుమార్, తహసీల్దార్‌గా చైత్ర, ఎంఈఓగా దత్తాత్రేయ విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే.శిరీష,ఉపాధ్యాయులు క్రాంతి, విజయలక్ష్మి, భాస్కర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2025 ఫిబ్రవరి 20 న హైదరాబాద్ సుందరయ్య పార్క్ నుంచి ప్రజా ప్రదర్శన, ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను నిర్వహిస్తున్నామని ప్రజలు, రైతులు, కూలీలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్, సహదేవ్ లు కోరారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక బాబు జగ్జీవన్ రామ్, బీఆర్.అంబేద్కర్ విగ్రహాల ముందు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్, సహదేవ్ మాట్లాడుతూ గత పదేండ్లు అధికారాన్ని వెలగబెట్టిన కేసీఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు.హామీల అమలులో ఆ ప్రభుత్వం వ్యవహరించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు నెలకు 25 వందలు తదితర హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు చిర బోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకుంటాం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ఆపదలో ప్రజలకు అండగా ఉండి, ఎల్లవేళలా ఆదుకుంటామని, ఆర్థిక చేయూత అందిస్తానని మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయజహంగీర్‌గౌడ్ అన్నారు.శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, పెద్దమాసాయిపేటలో నిన్న రాత్రి సుంచు యాదమ్మ అనారోగ్యంతో మరణించారు. మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ వారి కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.వారి సొంత నిధులతో రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల సత్యప్రకాష్, ఆలేరు మార్కెట్ డైరెక్టర్ ఎండి నసరుద్దీన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, మాజీ వార్డు సభ్యులు సుంచు వినోద్‌కుమార్, ఆదిజాంబవుల ఆటో యూనియన్ అధ్యక్షుడు బాకీ మొగులయ్య, పాలసంఘం చైర్మెన్ ఎర్రగుంట కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి సుంచు సంజీవ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒగ్గుకిషన్, సుంచు నరసయ్య, శంకరయ్య, యాదగిరి, సగ్గు కృష్ణయ్య, గొట్టిపర్తి బాలరాజు, రామచంద్రయ్య, సంగి మల్లేష్, పాల్గొన్నారు.



టీడీపీ మండల ప్రధానకార్యదర్శి వెంకటేశ్‌గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశ్‌గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, సుంకరి జంగయ్యగౌడ్, నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, పోలోజు గోవిందాచారి, యాట వెంకటేశం, తడక కోటేశ్వర్, సిలివేరు రాజు, చిన్నం కృష్ణ, బోదుల గణేశ్, తూర్పాటి శ్రీను పాల్గొన్నారు.



నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని సహయోగ్ గోశాలలో నిర్వాహకులు కొన్నేండ్లుగా గోశాలను నిర్వహిస్తు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇతర ఫౌండషన్స్‌కు అడాప్షన్ పేరిట గోవులను రవాణా చేస్తు వ్యాపారం చేస్తున్నారని బజరంగ్ దళ్ జిల్లా కోకన్వీనర్ మార్క శ్రవణ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గోశాలలో సందర్శించుటకు వచ్చే గోప్రేమికులను ఎవర్ని గోశాలోకి అనుమతించడం లేదని తెలిపారు.సేవపేరుతో గోమాఫియా పాల్పడు తున్నారన్నారు. అనుమానాలు గోశాల నిర్వాహకులను గమనించడంతో బలపడుతున్నాయన్నారు. గోశాలలో వున్న గోవులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అక్రమ రవాణా చేస్తూ పరుమార్లు పట్టుబడినప్పటికీ వారి వ్యవహార శైలి మారడం లేదని ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గోరక్షకులు, పోలీసులు పట్టుకున్న సుమారు 10వేల గోవులను చల్లూరు గోశాలకు తరలించామన్నారు.కానీ నిర్వాహకులు గోప్రేమికులను రైతులకు గోవులను వితరణ చేయడం లేదన్నారు

రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం భువనగిరి దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం అవనగంటిస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధికల్పన వృత్తి ఆధునీకరణకు నిధులు కేటాయిస్తామని ప్రతిజిల్లాకు రూ.10 కోట్లతో టీమోడ్రన్ దోబీఘాట్లు నిర్మిస్తామన్నారు.వృత్తిదారులందరికీ రూ.10 లక్షల తోటి రుణాలు అందిస్తామని పెన్షన్, రక్షణచట్టం, రజకఫెడరేషన్‌కు పాలకవర్గం హామీలన్నింటిని వెంటనే నెరవేర్చి వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. జిల్లా చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బొలగాని జయరాములు మాట్లాడుతూ వివిధవృత్తులకు ప్రభుత్వ హామీలను అమలుచేయాలని కోరారు.స్థానికసంస్థల బీసీ రిజర్వేషన్లు 42 శాతాన్ని వెంటనే అమలు చేసి, ఏబీసీడీ వర్గీకరణ చేసి అందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజకవృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, ఎలిమినేటినగేష్,వడ్లకొండరమేష్, నమిలే కరుణాకర్, పొన్న ఉప్పలయ్య, బొడిగె నర్సింహ, ఐతరాజు రాములు, పొడాల భిక్షపతి భువనగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



బస్వాపురం ప్రాజెక్టుకు రూ.500 కోట్లు కేటాయించి పూర్తి చేయాలి

- నిర్వాసితులకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే బడ్జెట్‌లో బస్వాపురం రిజర్వాయర్‌కు రూ.500 కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహరం చెల్లించి పునరావాసం కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు, తాగునీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణ కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించకపోవడంతో రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావడం లేదని రిజర్వాయర్‌కు సంబంధించిన పెండింగ్ నిధులను ఈ బడ్జెట్‌లో నన్న కేటాయింపులు చేసి నిధులను విడుదల చేస్తే రైతాంగానికి ఉపయోగపడుతుందన్నారు.వందలాది ఎకరాలు సాగులోకి రావడం వల్ల ప్రజలలో కొనుగోలుశక్తి పెరుగుతుందన్నారు.వ్యవసాయకూలీలకు పని దొరుకుతుందని, నిరుద్యోగ సమస్య కూడా కొంత పరిష్కారం అవుతుందని తెలిపారు.రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్.తిమ్మాపురం, లప్పానాయక్‌తండా, చొక్లాతండా ముంపుబాధితులకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన అన్ని సంక్షేమపథకాల అమలుకు రాబోయే బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్పొరేషన్లకు కూడా నిధులు కేటాయించి వాటి ద్వారా దళిత, గిరిజన, వెనకబడిన తరగతులు, మైనార్టీల సంక్షేమానికి పాటుపడాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి పాల్గొన్నారు.



కోర్టు విధులను బహిష్కరించి నిరసన

నవతెలంగాణ-రామన్నపేట

రంగారెడ్డి జిల్లా కోర్టులో జిల్లా న్యాయమూర్తి హరీష్‌పైన జరిగిన దాడిని నిరసిస్తూ స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు విధులను స్థానిక న్యాయవాదులు శుక్రవారం బహిష్కరించి నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన నిందుతుడు కరణ్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్, సామాజికకార్యకర్త డాక్టర్ వీరమళ్ళ రామ్ నర్సింహాగౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ.మజీద్, న్యాయవాదులు మామిడి వెంకటిరెడ్డి, బర్ల డేవిడ్, పాల్వంచ జగత్, సంగిశెట్టి బాలరాజు, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బీజేపీ నూతన జిల్లా అధ్యక్షునిగా నియమితులైన ఊటకూరి అశోక్ గౌడ్‌ను బీజేపీ ఆలేరుమాజీ పట్టణ అధ్యక్షులు పులిపలుపుల మహేశ్, నాయకులు చిలువేరు నర్సింహారెడ్డితో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు.

ఘనంగా రాయగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి చక్రతీర్థం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరి శ్రీ అలిమేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకవెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం విష్ణుపుష్కరిణిలో అంగరంగ వైభవంగా వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ నిర్వహించారు.గుట్ట దేవస్థానం నుండి స్వామి వార్లకు తలంబ్రాలు ,పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సూపరింటెండెంట్ ధరావత్ రామారావు, పబ్బా ఉపేందర్‌గుప్తా, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్,వైస్‌చైర్మెన్లు ఎన్నబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పాల్య హనుమంతునాయక్, మాజీ సర్పంచ్ కళ్లెం బాలనర్సింహ, డవూరిఅనంతప్ప, మేకలబాలనర్సింహాయాదవ్, మాజీ కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్, పండితులు సామిత్రి వెంకటాచార్యులు, రామాచార్యులు ఆకుల నర్సింహారావు, భక్తులు పాల్గొన్నారు.



ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలియజేశారు.ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం వైఎస్ఎన్.గార్డెన్‌లో కాంగ్రెస్ మండల శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమపథకాలు నేరుగా ప్రజలకు అందేటట్లు ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.స్థానిక సంస్థల టికెట్ల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ పైరవీలు చేయడం మాని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు.పైరవీలు చేస్తే టికెట్లు రావన్నారు. చిన్న చిన్న మనస్పర్ధలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.మండల స్థాయి నుండి బూత్ లెవల్ వరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు.ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతల వారిగా లబ్దిదారులకు అందజేస్తుందన్నారు.రైతు భరోసా,రైతుబీమా,ఆత్మీయ భరోసా,రేషన్‌కార్డులు,ఇందిరమ్మఇండ్లు, గృహజ్యోతి,రైతురుణమాఫీ,ఉచిత విద్యుత్,రూ. 500కే గ్యాస్,మహిళలకు ఉచిత బస్‌సౌకర్యంతో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అత్యధికస్థానాలు గెలిపించు కోవాలన్నారు.కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కే.వెంకటేశ్వరరాజు,ఎంఏ ఇజాజ్, బాల్దే రాములు, ఎగ్గిడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇందిరమ్మరాజ్యంలో అడవులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అవుతున్నాయని కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ఓబీసీ పట్టణ అధ్యక్షులు పోరాల సతీష్‌కుమార్‌తో కలిసి, దరఖాస్తు చేసుకొని వారుకి, మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనాలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు.నియోజకవర్గానికి కోడళ్ళు అయి వచ్చిన వారు మాపేరు,మా అత్తవారింట్లో రేషన్‌కార్డులో ఎక్కించుకోవాలన్నారు. మా పిల్లల పేర్లు రేషన్ కార్డులో ఉండాలని, ఇప్పుడు మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తు చేస్తున్నారని చెప్పారు. మీ సేవ కేంద్రాలను సందర్శించి రేషన్ కార్డుల దరఖాస్తుల గురించి తెలుసుకున్నారు.

డ్రగ్స్,గంజాయిలను నిర్మూలించాలి

- ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

డ్రగ్స్,గంజాయి లకు దూరంగా ఉండి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి పోస్టర్లను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మన్మధకుమార్‌తో కలిసి ఏసీపీ ఆవిష్కరించి మాట్లాడారు.డ్రగ్స్, గంజాయిపై అవగాహనా సదస్సులు డీవైఎఫ్ఐ,పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తామన్నారు.గ్రామాలు,పట్టణాలలో డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల విద్యార్థులు,యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటారని తెలిపారు.డ్రగ్స్,గంజాయి ఎక్కడ కనిపించిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండి యువత ఆదర్శంగా ఉండాలన్నారు.డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయికు వ్యతిరేకంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు అనేక అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.పోస్టర్‌ను ముద్రించిన డీవైఎఫ్ఐ బృందాన్ని ఏసీపీ,సీఐలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ యాదగిరిగౌడ్,డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్,డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు బోదాసు నరేష్,గుడ్డేటి సూర్జిత్,జిల్లా కమిటీ సభ్యులు రత్నం, శ్రీకాంత్,నాయకులు మానే కుమారస్వామి, ఖాశీం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కుర్రారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్తిగా పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులు గా అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా బాధ్యతలు స్వీకరించి స్వయంగా పాఠశాలను పరిపాలించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి. కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయులుగా ,అధి కారులుగా, ప్రజా ప్రతినిధులుగా చక్కటి పాత్రను పోషించారని అభినందించారు. దీంతో పిల్లల యొక్క ఆత్మస్థైర్యాన్ని,మేనేజ్మెంట్ స్కిల్‌ను పెంపొందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంగా పాండవుల శృతి, విద్యాశాఖ మంత్రిగా గడ్డం రేవతి, ఎమ్మెల్యేగా వల్లూరి వైష్ణవి, కలెక్టర్‌గా ఎర్రగుంట అంజలి, ఆర్డీడిగా కల్వకూరి అభినయ్ డిఈఓ గా రాగుల సౌమ్య, ఎంఈఓగా సోలిపురం ప్రసన్న, మరికొందరు ఉపాధ్యాయులుగా నాన్‌టీచింగ్ స్టాఫ్‌గా చక్కగా వ్యవహరించారు.పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు న్యాయ నిర్ణయాలుగా వ్యవహరించారు. కుర్రారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సందడి ఆహ్లాద వాతావరణం నెలకొంది.



సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు సాహిత్యం దోహదం

- తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి

నవతెలంగాణ-రామన్నపేట

భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడమే కాకుండా సామాజిక రుగ్మతలను రూపుమాపేమందుకు సాహిత్యం దోహదపడుతుందని తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సంయుక్త నిర్వహణలో కవిత్వం, కథ, పాట రచనపై కార్యశాల కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రెహాత్‌ఖానం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యశాలలు విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని పెంపొందిస్తాయన్నారు.భాష పట్ల, సాహిత్యం పట్ల మరింత ఆసక్తి కలిగేలా చేస్తాయన్నారు.అమ్మానాన్నలు, ,గురువులు కూడా చెప్పలేని వారికి సాహిత్యం, పుస్తకాల ద్వారా భర్తీ చేస్తుందన్నారు.మనిషిని, మనిషిగా ప్రేమించడం నేర్పిస్తుందని, ప్రకృతికి మనిషికి జరిగే సంఘర్షణల ద్వారా కవిత్వం పుట్టుకొస్తుందని తెలిపారు.మనిషి యంత్రాన్ని తయారు చేసినా ఆ యంత్రం మనిషి ఆధీనంలోనే ఉంటుందని పేర్కొన్నారు.మనిషి మెదడే అన్ని యంత్రాల ఆవిష్కరణకు కారణమని, పరుల కోసం పాటుపడని మనిషి వ్యర్థమని సినారె అన్నారని తెలిపారు. సాహిత్యం వినేతత్వాన్ని నేర్పిస్తుందని, మెదడును మించింది లేదన్నారు. మెదడు సృజనాత్మకత కలిగి జ్ఞానాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.వట్టికోట అల్వార్ స్వామి నేల ఇది అని పుస్తకాలు చదవడం చదువు కాదన్నారు. పరిసరాలలో జరిగే సవాళ్లను అవగాహన చేసుకోవాలని, సాహిత్యం ద్వారా అనేక విషయాల అవగాహన కలుగుతుందని తెలిపారు.జీవితాన్ని ఎలా ముందుకు సాగాలో నేర్పిస్తుందని వివరించారు.17వ శతాబ్దం నాటి వేమనపద్యాలు ఈనాటికి కూడా వాస్తవంగా కనిపిస్తున్నాయని, మానవత్వం నిండిన మనిషిగా జీవించడం నేర్చుకోవాలన్నారు.మంచి మనిషిగా జీవించేవాడే దేవుడని, దేవుడులాగా మానవత్వం గల మనిషిగా మారాలని, సాహిత్యం పుస్తకంలో లేని విషయాలను తెలియజేస్తుందని చెప్పారు.కార్యశాల కన్వీనర్, తెలుగు శాఖ అధ్యక్షులు డా. తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులలో సృజనాత్మక విలువల్ని పెంపొందించడానికి కార్యశాల ఉపయోగపడుతుందని, ఈ కార్యశాలలో ఈరోజు డిగ్రీ (ప్రథమ, ద్వితీయ, తృతీయ) చెందిన 70 మంది శిక్షణ పొందారని తెలిపారు. ప్రముఖ కవి రచయిత పెరుమాళ్ల ఆనంద్ కథ నిర్మాణము వస్తువు రచన విధానంపై అవగాహన కల్పించారు.ప్రముఖకథా రచయిత డాక్టర్ సాగర్ల సత్తయ్య కవిత్వం వస్తువు నిర్మాణ పద్ధతులు అనే అంశంపై అవగాహన కలిగించారు. ప్రముఖ కవి తెలంగాణ సాహితీ హైదరాబాద్ నగర కార్యదర్శి ఏభూషి నరసింహ పాట వస్తువు నిర్మాణ పద్ధతులు అనే అంశంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎండి.హసేన, విశిష్ట అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జెసి.బాబు, డాక్టర్ రాచమల్ల శ్రీనివాస్, తెలుగు అధ్యాపకులు ఏ.ఆంజనేయులు, తెలంగాణ సాహితీ జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపికృష్ణ, సాహితీమిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, శ్రవణ్, అందోజు నాగభూషణం, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యుత్ మోటార్ల వైరు చోరీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం బేగంపేట గ్రామ రైతులకు చెందిన మూడు వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటార్ వైరు చోరీ అయినట్లు రైతులు తెలిపారు. శుక్రవారం వివరాలు చెప్పారు. మంత్రాల సుమన్, జెల్ల భాస్కర్, నీల ఉప్పలయ్యలకు చెందిన వ్యవసాయం బావుల వద్ద సుమారు ఒక్కొక్కరి మోటారుకు చెందిన 100 మీటర్ల వైరు చోరీకి గురైనట్లు చెప్పారు. దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నట్లు చెప్పారు. రాజపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.



జల్లయ్య మృతి పార్టీకి తీరంలోటు

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రానికి చెందిన బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు దుబ్బ జల్లయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటని బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య అన్నారు. శుక్రవారం జల్లయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబానికి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు 10 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిక మునికుమార్, జిల్లా కార్యదర్శి బొడి అశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మాధగోనినరేందర్ గౌడ్ , సీనియర్ నాయకులు బొలుగురి రమేష్ , మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్, ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి మాజీద్, జిల్లా కార్మిక విభాగం నాయకులు చింత శివరామకృష్ణ , పోలే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

8 లీటర్ల మద్యం పట్టివేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఘర్ష గడ్డ గ్రామానికి చెందిన మోటం రాములమ్మ తన ఇంట్లో అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తుందనే పూర్తి సమాచారంతో శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించి 8.7 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని రాములమ్మ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ బ్యాక్ లాగ్ ఫీజు చెల్లింపునకు చివరి తేదీ 28
సీఓఈ డాక్టర్ ఉపేందర్ రెడ్డి

నార్కట్‌పల్లి :మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఫీజు పరిధిలోని సంవత్సర ప్రాతిపదికన అభ్యసించి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు చివరి అవకాశం గా గతంలో ప్రకటించిన తేదీలలో స్వల్ప మార్పులు చేస్తూ ఈ నెల 28 వరకు ఫీజు గడువు పొడిగించినట్లు సిఓఈ డా ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా డిగ్రీ సిబిసిఎస్ విధానంలో 2016- 17 విద్యా సంవత్సరం నుండి 2019- 20 విద్యా సంవత్సరం వరకు అభ్యసించి ఉత్తీర్ణత సాధించని వారు సైతం ఈ నెల 28 లోపు ఫీజులు సంబంధిత కళాశాలల్లోచెల్లించాలని తెలిపారు.

హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ: పట్టణంలో నక్ష సర్వేకై హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ తెలిపారు. సర్వే ఆఫ్ ఆండియా ఏడి ఫరీదా, సర్వే జిల్లా అసిస్టెం ట్‌డైరాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అధికారులతో కలిసి హెలికాప్టర్ ద్వారా ట్రయల్ వేశామన్నారు. సర్వే ఆఫ్ ఇండియా, మున్సిపాలిటి, రెవెన్యూ తదితర శాఖల సంయుక్తంగా చేపట్టిన నేషనల్ జియో స్పేషియల్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్‌హ్యాబిటేషన్ సర్వేకు రాష్ట్రంలోని మిర్యాలగూడతో కలిపి పది పట్టణాలకు పైలట్ ప్రాజెక్టుగా ఎంపికయ్యాయన్నారు. సేకరించిన వివరాలను మున్సిపల్ కార్యాలయ భవనంపై ఏర్పాటుచేసిన డీజీపీఎస్ యంత్రం నిక్షిప్తం చేసుకుంటుం దన్నారు. పట్టణ పరిధిలో పలు శాఖల సహకారంతో ఏర్పాటు చేసిన 14 బృందాలు పట్టణ శివారు ప్రాంతాల నుంచి 255 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయించి సర్వే చేపడ్తామన్నారు. కార్యక్రమంలో సోమయ్య, హరీష్, అంజయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రణయరాగం పల్లవించిన రోజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మూడుముళ్ళు ఏడడుగులు వేసి పెద్దలు కుదిర్చిన సంబంధం మాత్రమే పెండ్లిగా భావిస్తారు.నాటి రోజుల్లో పెద్దలు కుదిర్చిన పెండ్లిరోజే ఒకరిమొఖాలు ఒకరు చూసుకునే వారు పెద్దల్ని ఎదురించే దమ్ము, ధైర్యం కనీసం వారితో చెప్పుకోవాలంటేనే జంకుతారు. పూర్తి విషయాలు తెలియకుండానే తల్లిదండ్రులు, అమ్మాయి, అబ్బాయి తాలూకు ఆస్తిని చూసి వివాహం జరిపిస్తారు. కానీ కొంతమందికి అది వెలుగులే కాదు చీకట్లు కమ్ముకుంటున్నాయి. ప్రస్తుతకాలంలో సినిమా హీరోల నుండి మొదలు రాజకీయ నాయకుల వరకు ప్రేమవివాహాలు చేసుకొని విడాకుల వరకు వస్తున్నాయి. ప్రధానకారణం ఆస్తిని చూసి పెండ్లి చేసుకున్నారే తప్పా ఒకరినొకరు అర్థం చేసుకొని పెండ్లి చేసుకొన్న సినీ హీరోలు రాజకీయ నాయకులు తక్కువ ఉంటారు. ప్రేమలో డబ్బు ఐశ్వర్యం ఏవి పని చేయవు అని పలు సందర్భాల్లో వింటూ ఉంటాం జీవితంలో ఎన్నో ఆటుపోట్లను కేవలం ప్రేమ ద్వారానే సాధ్యమౌతుందన్నది నగ్నసత్యం.

పెద్దల్ని ఒప్పియ్యడంలో వెనకబాటు

ప్రేమించి లేచిపోదామా? అని కొంత మంది ఆలోచిస్తే మరి కొంతమంది తమ అవసరాల మేరకే ప్రేమించి తీరా పెండ్లి వరకు వచ్చే సరికి వారి తల్లి తండ్రులకు భయపడి కొంతమంది అయితే కులం అడ్డొస్తుందని మరికొంత మంది ! ఇలా కూడా ఆత్మహత్యలకు దారితీస్తూ కన్న వారికి,అయిన వారికి దూరమవుతున్న సందర్భాలు ఎప్పుడూ ఏదో ఒకచోట వింటున్నాం. ప్రేమ అంటే మనుషులే కాదు.. ఇద్దరి ఇష్టాలు, అభిప్రాయాలు ఒకరికొకరు అర్థం చేసుకొని ఆదర్శప్రాయంగా నిలిచినప్పుడే ప్రేమ వివాహానికి సార్థకత ఉంటుంది. ప్రేమలో ఉన్నప్పుడు వారి అనుభూతులు, ఆనందాలు, విషెస్‌లు, గుడ్‌మార్నింగ్ మొదలు గుడ్‌నైట్ వరకూ రోజులను క్షణాల్లో గడిపేస్తూ మధురమైనఅనుభూతులు ప్రేమ వలయంలో మునిగి తేలుతారు.ప్రేమ వివాహాల్లో ప్రేమించడమే కాదు ఒకరికొకరు అర్థం చేసుకొని పెద్దలను ఒప్పించి ఆదర్శ ప్రాయంగా నిలవాలని కాంక్షిస్తూ ప్రేమికుల రోజు దినోత్సవం సందర్భంగా జిల్లాలో పలువురు ప్రేమవివాహాలు చేసుకున్న జీవనపయనం 'నవతెలంగాణ' పలకరించగా వారి జీవిత భాగస్వామితో పంచుకున్న విశేషాలు.

పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకున్నాం



పుల్లె నరేష్- యాదగిరిగుట్ట

మాది ప్రేమ వివాహం పెద్దలను ఒప్పించి పెండ్లి చేసుకున్నాం. ప్రస్తుతం జర్నలిస్టుగా కొనసాగుతూ జీవనం సాగిస్తున్నాం. ఇద్దరం చదువుకొని ఒకరికొకరు అర్థం చేసుకొని నాతో కష్ట సుఖాల్లో నా భార్య పాలు పంచుకుంటోంది.. ప్రేమించి పెండ్లి చేసుకొనే వారు కొంత ఆలస్యమైనా ఫర్వాలేదు.కానీ పెద్దలను ఒప్పించి చేసుకోవడం మంచిది.

దళితులపై పెరుగుతున్న దాడులు, హత్యలు

- దళితుల చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి



నవతెలంగాణ-సూర్యాపేట

దేశవ్యాప్తంగా దళితులపై దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో, దళితులకు సంబంధించిన చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి విమర్శించారు. శుక్రవారం స్థానిక ఎంవిఎన్ భవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తమిళనాడులో ఇంటర్ చదువుతున్న దళిత విద్యార్థి కాలేజీకి వెళ్లడం కోసం బుల్లెట్ బండి కొనుక్కొని కాలేజీకి వెళుతుండగా ఓర్వలేని అగ్రకులాలు తక్కువ కులం వాడివని బుల్లెట్ మీద కాలేజీకి వెళ్తావా అంటూ రెండు చేతులు నరికి నటువంటి దుర్మార్గమైన చర్యని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. అట్లాంటి చర్యలను ప్రభుత్వాలు సమర్థించే విధంగా ఉన్నాయే తప్ప ఎక్కడ వాటిని అరికట్టడంలో చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. కులం పేరుతో జరుగుతున్న అవమానాలు రాజ్యాంగ మనుగడకే ప్రశ్నార్థకం అన్నారు. ఆర్మీ జవాన్ సైతం అగ్రకులస్తులు దాడి చేస్తున్న విషయం ఇటీవల జరిగిందని తెలిపారు. హైదరాబాద్ పక్కనే ఉన్న చిలుకూరు వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ప్రధాన అర్చకుడు రంగరాజన్ ఒక దళితుడైన పరశ్రీ అనే యువకుడిని పూజారిగా నియమించినందుకు, రామరాజ్యమని ప్రైవేట్ ఆర్మీ స్థాపనకు సహకరించాలని కోరితే తాను రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తానని చెప్పినందుకు రంగరాజన్ పై దాడి జరిగిందని అన్నారు. అభ్యుదయవాదులు మేధావులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించే కొంతమంది వ్యక్తులపై ఉన్మాదంతో దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు హత్యలను అరికట్టాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు ,జిల్లా నాయకులు నాగమణి, రమణ, టేకుల సుధాకర్ ,దుర్గారావు, గిరి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి పై దాడి చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై జరిగిన దాడి తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ న్యాయాధికారి సంఘం (టీజేఏ)తో ఐలూ పూర్తి మద్దతు ప్రకటిస్తుంది ఈ క్రూరమైన దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల న్యాయాధికారులు ,న్యాయవాదులపై దాడులు పెరిగాయన్నారు.ఇది న్యాయవ్యవస్థ స్వతంత్రతకు, న్యాయవ్యవస్థ భద్రతకు తీవ్రమైన ప్రమాదమని తెలిపారు.నిందితునిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలను నివారించేందుకు కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా భువనగిరి, రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్,గుట్ట కోర్టులలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువా సోమయ్య, తడక మోహన్, పాల్వంచ జగతయ్య, బొల్లేపల్లి కుమార్, సీస శ్రీను, చింతల రాజశేఖర్‌రెడ్డి, బొడ్డుకిషన్, ఎండి నేహాల్, భీమగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.



న్యాయవాదుల రక్షణ చట్టం అమల్లోకి తీసుకురావాలి

- చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. 9వ అదనపు కోర్టు రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి హరీష్‌పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరుగకుండా ఉండాలంటే కఠినమైన చట్టాలు రూపొందించాలన్నారు.నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తాడూరు పరమేశ్, ప్రధానకార్యదర్శి రాపోలు వేణు, కోశాధికారి పడమటి మహిపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జెల్ల రమేశ్, లేడీ రిప్రజెంటేటీవ్ అల్లి స్వాతి, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జక్కర్తి శేఖర్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, భిక్షపతి, తడక మోహన్, పాల పరమేశ్, ఎమ్‌డి.ఖయ్యుమ్, చామట్ల జంగయ్య, దేశబోయిన శ్రీశైలం, మేడి సత్యనారాయణ, జ్యోతి, రాఘవేందర్ పాల్గొన్నారు.



వీర జవాన్లకు నివాళ్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు ధైద శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన భారత వీర జవాన్లకు ఘన అశ్రునివాళ్ల అర్పించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకు వెళుతున్న వాహనాల కాన్వాయ్ లేతిపుర (అవంతిపుర సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది రిజర్వు పోలీస్ ఫోర్స్ సీఆర్‌పీఎఫ్ సైనికులు మరణించారు. ఈ ఘటనలో ప్రాణాలర్పించిన భారత వీర జవాన్లను స్మరిస్తూనివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధీరావత్ ధర్మానాయక, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, నరసింహ అడ్వకేట్, ధైద సంజయ్‌కుమార్, పోలేపాక సురేందర్, ఉబ్బపల్లి శంకర్, చిలుముల చిన్నవెంకట్ ,ధైద గోపి, చిలుమల కొండల్, ధైద శ్రీకాంత్, రోహిత్ ,గూడపూరి విజయ్, ఉబపల్లి రాజు, ధైద వెంకటేష్, ధైద శరత్, ఉబ్బపల్లి రాజ్‌కుమార్, కత్తుల అవినాష్, కోమల రవి, ధైదా సాయినాథ్, బొల్లంపల్లి సైదులు, ఈట గిరి, ధైద చింటూ, ధైద శ్రీకాంత్, కత్తుల సైదులు, ధైద రవి కిషోర్ పాల్గొన్నారు.

వారిజాల వేణుగోపాల స్వామి క్షేత్రాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

నవతెలంగాన-చిట్యాల

నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి క్షేత్రాన్ని చిట్యాలకు చెందిన సీనియర్ సివిల్ జడ్జి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికారి పున్న శ్రీదేవి [illegible] సందర్శించారు. భర్త కేమ రామ కిషన్ తో కలిసి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మెన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, భక్తులు, అర్చకులతో జడ్జి దంపతులు పల్లకి సేవలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, చిట్యాల కనకదుర్గ దేవాలయ కమిటీ డైరెక్టర్ గంజి వెంకటేశం, యేళ్ళ వెంకన్న పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. మంత్రోచ్ఛారణల మధ్య వేద పండితులు ఆశీర్వచనం అందించారు. జడ్జి రాక సందర్భంగా గుట్టపై పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.





కులాంతర, మతాంతర వివాహాలకు ప్రత్యేక చట్టం తేవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో కులం మతం అనే భూతం అంతరించే వరకు ప్రేమ పెళ్లిళ్లు జరగాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. ప్రేమికుల రోజున వినయ్ తేజ, మనీషాలకు ప్రేమ వివాహం రిజిస్టర్ చేయించి అనంతరం అంబేద్కర్ సాక్షిగా దండలు మార్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులాంతర వివాహాలు పెరగాలని వారికి రక్షణగా ప్రత్యేకంగా చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కుల వివక్ష పేరుకు పోతున్నా పట్టించుకునే వారు లేకపోయారని కులాంతర వివాహాలు చేసుకుంటే దాడులు హత్యలు చేస్తున్నారని కనీసం వారికి రక్షించే వ్యవస్థ లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుల, మతాంతర వివాహాలకు ప్రభుత్వం తక్షణమే ఒక రక్షణగా చట్టం తీసుకురావాలని లేని పక్షంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా పోరాటాలకి కెవిపిఎస్ సిద్ధమవుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య కేవీపీఎస్ నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు ధైర్య దేవయ్య ఎల్ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కో కన్వీనర్ ఆర్యే రణదీవే, నాయకులు సందీప్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కార్మికుల పోరాట నాయకుడు రాములు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరపు పాండు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

హుజూర్నగర్ నియోజకవర్గంలో నాడు వ్యవసాయ కార్మికుల పోరాటాల నాయకుడు కామ్రేడ్ బత్తిని రాములు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరపు పాండు అన్నారు.శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాములు 24వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాములు తన జీవితకాలంలో వ్యవసాయ కార్మికుల కూలీరేట్లకొరకు నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు అన్నారు. పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిల్ల నవీన్,సీనియర్ నాయకులు పాశం వెంకట నారాయణ,తురక వీరయ్య తుమ్మకొమ్మయోన,చిన్న వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు,రేపాకు వీరస్వామి,ఇందిరాల నరసయ్య, ఎలక సోమయ్య గౌడ్,గణపరపు శ్రీను,శీలం వెంకన్న,ఇంటి తిరుపయ్య, ఉప్పతల గోవిందు, పంగా వెంకటి,ముశిని షంబయ్య, మడూరి నరసింహచారి,బత్తిని అక్కమ్మ,దాసరి సుభద్ర,బత్తిని విజయ్,బత్తిని శ్రీనివాస్,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రిషిక



నవతెలంగాణ-మర్రిగూడ

మిషన్ భగీరథ తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రిషిక అధికారులకు సూచించారు.తాగునీటిపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.వాటర్ ట్యాంకులను పరిశీలించి,మిషన్ భగీరథ నీటి సరఫరా గురించి స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఎండకాలంలో నీటి ఎద్దడి కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని,ప్రజలు కూడా తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించి,సంబంధిత అధికారులు,సిబ్బంది పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి,మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

నోముల గ్రామంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామంలో నూతనంగా కనకదుర్గ దేవాలయం నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. శుక్రవారం గ్రామంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ ఆవరణలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల యాదగిరి, భూపతి నరసింహ, దిండుగాల లక్ష్మయ్య, రాచకొండ పెద్దులు, కాంబ్లి శ్రీధర్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 165 చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం సమీపంలో చోటు చేసుకుందని సీ.ఐ మన్మధ కుమార్ శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట మండల కేంద్రానికి చెందిన బింగి శివ (27) చౌటుప్పల్ నుండి దండుమైలారం బైక్ పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అటు నుంచి వెళ్తున్న వారు108లో మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సీ.ఐ మన్మధ కుమార్ తెలిపారు.

విద్యావ్యవస్థను కాపాడుకోవాలి

నవతెలంగాణ-కోదాడటౌన్



గత పది సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా తాను పదవి విరమణ చేసిన నాటి నుంచి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పని చేశానని తెలిపారు. విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కృషి చేయడంతో పాటు విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సూరం ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు స్వామి, పందిరి నాగిరెడ్డి, చిన్ని, గంగాధర్, నరేష్, ఎస్ఎస్ రావు, ప్రసాద్, విజయ భాస్కర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

జన జాతర.. నిధుల పాతర

- నత్తతో పోటీ పడుతున్న పనులు.. హడావుడితో పనులలో లోపించిన నాణ్యత
- పాత చలువ తడకలతో గుట్ట పైన అలంకరణ
- రేపటి(ఆదివారం) నుండి పెద్దగట్టు జాతర ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత అతిపెద్ద రెండవ జాతరగా పేరుగాంచిన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో అభివృద్ధి పనుల పేరుతో నిధులకు పాతరేస్తున్నారు. ప్రధానంగా గత పాలకుల హయాంలో జరిగిన ప్రతి జాతర సమయంలో పెద్దగట్టులో శాశ్వత అభివృద్ధికి నోచుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఐదు సార్లు జరిగిన జాతరకు రూ.12 కోట్లు విడుదల కాగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసింది.ఇదిగాక వేలం పాటల ద్వారా వచ్చిన మూడు కోట్లతో కలుపుకొని ఇప్పటి వరకు రూ.20 కోట్ల వరకు దేవాలయం అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. కానీ ఇప్పటి వరకూ శాశ్వత నిర్మాణాల జాడ మాత్రం కనిపించడం లేదు. దాదాపుగా 30 లక్షల మందికిపైగా భక్తులు వస్తుంటారు. ఈసారి 16 తేదీన ప్రారంభమై ఐదు రోజుల పాటు జరిగే జాతర 20వ తేదీతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో గుట్ట పైన, కింద వసతులు కరువయ్యాయి. కాగా శాశ్వత పనులకు ఆ నిధులు నోచుకోలేదు. ముఖ్యంగా మహిళలకు తగినంత వసతులు లేవు. ప్రత్యేకంగా స్నానాల గదులు, దుస్తులు మార్చుకునే గదులు నిర్మించలేదు. కానీ వీటిపై మాత్రం బిల్లులను ఎత్తుకోవడం గమనార్హం. అదేవిధంగా మూడు విడతల్లో మంజూరైన దాదాపుగా కోటి రూపాయలతో నిర్మించిన కోనేరు కూడా పూర్తిగా అభివృద్ధి కాకుండా నిలిచిపోయింది. శివుడి విగ్రహాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేయడం వల్ల భక్తులు అసంతృప్తిగా ఉన్నారు. అదేవిధంగా తాగునీటి ట్యాంకు ఉన్నప్పటికీ గుట్ట పైన కింద అక్కడక్కడా ఏర్పాటు చేసిన కుళాయిలకు పూర్తి స్థాయిలో నీటి సరఫరా జరగని దుస్థితి నెలకొంది. మహిళలకు మరుగుదొడ్లు తగినన్ని లేవు.ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు ధ్వంసం అయి నిరుపయోగంగా ఉన్నాయి. వేసిన సిమెంట్ రోడ్ల కు ప్యాచ్ వర్క్ చేస్తూ కోట్ల రూపాయలు ఖర్చులు పెట్టినట్లు బిల్లులను ఎత్తుకున్న పరిస్థితి నెలకొంది. అదేవిధంగా గత 2023 లో జరిగిన జాతరలో గోపురాల నిర్మాణాల కోసం రూ.50 లక్షలు కేటాయించారు. శంకుస్థాపన కూడా చేశారు. కానీ నిర్మాణం కాలేదు. మరి ఆ రూ.50 లక్షలు ఎటు పోయాయో తెలియని పరిస్థితి నెలకొంది. అదేవిధంగా మహిళలు స్నానాలు చేసేందుకు దుస్తులు మార్చుకునేందుకు 15 లక్షలు మంజూరు చేశారు. బిల్లును ఎత్తుకున్నారు కానీ పనులు జరగలేదు. ఇది గాక గుట్ట పైన ఉన్న కోనేరు నిర్మాణం కోసం గతంలో 7 లక్షలు మంజూరు అయ్యాయి. కానీ నిర్మాణం జరగలేదు. ప్రస్తుతం కూడా నిధుల జాతర-అభివృద్ధి పాతరగా మారింది.

గతంలో నాసిరకం పనులపై విజిలెన్స్ విచారణ...

గత 2015 జాతరలో కోనేరును రూ.60 లక్షలతో నిర్మించారు. మళ్లీ 2017లో జరిగిన జాతరలో కూడా రూ.40 లక్షలతో మరోమారు కోనేరు పనులను చేపట్టారు. తిరిగి ఈ సంవత్సరం కూడా కోనేరు నిర్మాణాన్ని చేపట్టారు. కోనేరు నిర్మాణాన్ని మూడు సార్లు చేపట్టడం గమనార్హం. అదేవిధంగా గత జాతరలో 8 లక్షల వ్యయంతో కుట్టించిన గజ్జల లాగులు, బేరిలు యాదవులకు పంపిణీ చేశారు. ఇప్పుడు ఇంకా కొంతమందికి అవి చేరనే లేదు. అదేవిధంగా గుడి చుట్టూతా పలు రకాల పనులు ఇంకా బిగింపు కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయి. ఇది కాక గుట్టపైన పూర్తిస్థాయిలో లైట్ల బిగింపు జరగలేదు. పనులలో



నాసిరకమైన సిమెంటు, ఐరన్, దొడ్డు ఇసుకను వాడుతున్నారు .గత 2015 సంవత్సరంలో జరిగిన జాతర పనులలో అవినీతి జరిగిందని ఆనాటి "ప్రజాశక్తి" (ప్రస్తుతం నవ తెలంగాణ) పత్రికలో వార్తా కథనం వచ్చింది. కాగా ఆ రోజు కాంగ్రెస్ పార్టీలో ఎంపీగా ఉన్న ప్రస్తుత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విజిలెన్స్ అధికారులకు అవినీతిపై ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆరోజు ఆ పనులకు చెందిన కాంటాక్ట్ వాళ్లకు డబ్బు మంజూరు కాలేదు.ఆ రోజు పెద్దగట్టు అభివృద్ధి పనులపై విజిలెన్స్ అధికారుల విచారణ జరగడం సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే. కాగా ఒకమారు విజిలెన్స్ అధికారుల విచారణ జరిగినప్పటికీ గుట్టలో మాత్రం ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే జాతరకు మాత్రం అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయింది. జాతర సమయంలోనే అధికారులకు దేవాలయం అభివృద్ధి గుర్తుకొస్తుంది తప్ప మిగతా సమయాలలో దేవాలయం గురించి కనీసం పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అదేవిధంగా నీటి వసతి కోసం గత జాతరలో పటిష్టమైన పైప్ లైన్ అమర్చి గుట్టపైకి నీటి సరఫరా చేశారు. గత సంవత్సర పైపులు ధ్వంసం కావడంతో మళ్లీ అవే పనులను ఈ సంవత్సరం కూడా చేపట్టారు. ఈ విధంగా జాతర సమయంలో చేసిన పనులకు నిధులు విడుదల కావడం అవి అవినీతిమయంగా మారడం నిత్యకృత్యంగా మారింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది భక్తులు పెద్దగట్టు జాతరకు వస్తున్నప్పటికీ దేవాలయానికి మాత్రం చిల్లి గవ్వ కూడా ఆదాయం చెందడం లేదు. ఈనెల 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జాతర జరగనున్నది. పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ప్రధానంగా పెద్దగట్టు జాతర రాష్ట్ర పండుగగా గుర్తించాలని యాదవులు గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ అది నెరవేరడం లేదు. అదేవిధంగా గత ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు అధికారంలోకి వచ్చి తర్వాత ఒక్కసారి కూడా జాతరకు వచ్చింది లేదు.అదేవిధంగా రాష్ట్ర పండుగగా పెద్దగట్టు ను ప్రకటిస్తామని అప్పుడు కేటీఆర్, కవితలు జాతరకు వచ్చి ప్రకటించారు. కానీ అమలుకు నోచుకోలేదు. ఇక ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కోసం 5 కోట్లు విడుదల చేశారు. కానీ నేటికి ఒక మంత్రి కూడా పెద్దగట్టు వైపు మాత్రం కన్నెత్తి కూడా చూడడం లేదు. ఈ క్రమంలో సియం రేవంత్ రెడ్డిని జాతరకు తీసుకుని రావాలని నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. టిడిపి లో ఉన్న సమయంలో పెద్దగట్టు దర్శనానికి వచ్చిన రేవంత్ జాతరకు వస్తాడా లేదా చూడాలి. ఆయన రాక కోసం భక్తులు, యాదవులు, యాదవ సంఘాలు ఎదురుచూస్తున్నారు.

పాత చలువ తడకలతో గుట్ట పైన అలంకరణ....

జాతరను ఘనంగా జరపాలని ఉద్దేశంతో ప్రభుత్వం కోట్లు మంజూరు చేసింది. ఈనేపథ్యంలో గుట్ట పైన దేవాలయం చుట్టూతా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లను పాత తడకలతో ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడ్డారనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రతి జాతర సమయంలో కొత్త వాటితో చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈసారి అవినీతికి కక్కుర్తి పడి 5 రోజుల కోసం లక్షన్నర కు పాత తడకలతో ఏర్పాటు చేశారు. కొత్త తడకలకె బిల్లులు పెడుతున్నట్లు తెలిసింది.ఈ క్రమంలో పాలకవర్గంలో, అధికారులలో కొంతమంది కుమ్మక్కై జాతర పేరున అందినకాడికి దండుకుంటున్నారన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. దీంతో జాతరలో అభివృద్ధి పనులను దక్కించుకున్న పలువురు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నాసిరకం పనులు చేస్తూ నిధులను దోచుకుంటున్నారు.ప్రధానంగా కాంట్రాక్టర్ తో పాటు కొంతమంది అధికార పార్టీకి చెందిన వారు ఇందులో భాగస్వామ్యం అయినట్లు సమాచారం. ఇక ఆదివారం (రేపటి) నుండి జాతర ప్రారంభం కానున్నది. అయినప్పటికీ పనులు మాత్రం పూర్తిస్థాయిలో చేపట్టలేదు. ఇప్పటికీ గుట్ట పైన, క్రింద పనులు జరుగుతూనే ఉన్నాయి. రెండు రోజుల్లో పనులు పూర్తిఅయేటట్లు కనిపించడం లేదు. ప్రధానంగా జాతర సమయంలోనే పనులు చేయడం అవి కూడా నాణ్యత లేకుండా అవినీతి అక్రమాలకు నిలయంగా మారాయి. ప్రధానంగా వేలల్లో పూర్తయ్యే పనులకు లక్షలు ఖర్చయినట్లు లెక్కలు చూపిస్తున్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించి పూర్తిస్థాయి నిర్మాణాలను చేపట్టి దేవాలయాభివృద్ధికి పాటుపడాలని పలువురు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా గత నెల 26న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన గ్రామాలలో ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలోని ఉదయాదిత్య భవన్లో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మేస్త్రీలకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ముఖ్యంగా గత నెల 26 న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె అవగాహన కల్పించారు. ఇంటి నిర్మాణానికి తీసుకోవాల్సిన విస్తీర్ణం, చెల్లింపులు, వాడవలసిన సాంకేతిక అంశాలపై తెలియజేశారు. కొత్తగా నిర్మించిన ఇండ్లకు మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు చేయడం జరుగుతుందని, పాత ఇండ్లకు ఎలాంటి నిధులు ఇవ్వడం జరగదని ,అంతేకాక ఉన్న ఇంటికి కొనసాగింపుగా ఇల్లు నిర్మించినా బిల్లులు ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. వివిధ దశలలో చెల్లింపుల విధానాన్ని, అయా ఇంటి నిర్మాణంలో వాడాల్సిన సామాగ్రి,ఇతర సాంకేతిక సమస్యలు తదితర అంశాలపై వివరించారు ఈ సమావేశానికి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజకుమార్, ఆర్డిఓ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



తోపుడుబండ్ల కార్మికులపై బెదిరింపులు ఆపాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలో సోడాలు అమ్ముతూ జీవనం గడుపుతున్న కార్మికులపై కొంతమంది నాయకులు బెదిరింపులకు, వేధింపులు గురిచేయడం ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో సోడా బండ్లు నిర్వహిస్తున్న తోపుడుబండ్ల కార్మికులతో స్థానిక అంగడిలో శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి తోపుడుబండ్ల యూనియన్ సీఐటీయూ సమావేశం మేడ ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్లకు తోపుడు బండ్ల ద్వారా, సోడా బండ్ల ద్వారా చిరువ్యాపారం చేస్తూ అనేక కుటుంబాలు జీవనం గడుపుతున్నాయని తెలిపారు. అలాంటి కార్మికులను పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు మాకు నెలకు కొంత డబ్బులు ఇస్తేనే మీరు సోడాలు అమ్ముకోవచ్చని, లేదంటే కుదరదని బెదిరింపులకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా బెదిరింపులు మానుకోవాలని, లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఉపాధి కల్పించే పరిస్థితి లేదని స్వయం శక్తితో బతికే వారిపై ఇలా బెదిరింపులు తగవని హెచ్చరించారు. దేవాదాయ అధికారులు ఇలా బెదిరించే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం ప్రసిద్ధి చెందినదని ఇక్కడ చిరు వ్యాపారస్తులను కూడా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రోత్సహించి ఆదుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐటీయూ మాజీ జిల్లా కమిటి సభ్యులు బబ్బూరి పోశెట్టి, శ్రీ లక్ష్మి నర్సింహ, తోపుడు బండ్ల యూనియన్ సీఐటీయూ వ్యవస్థాపకులు కానుగంటి రామచంద్రం, యూనియన్ అధ్యక్షులు ఎం.ఐలయ్య, యూనియన్ నాయకులు చాట్లవెంకటేష్, బాకీ సోమేశ్వర్, సోదాబత్తులరాము, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లినర్సిరెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రేపు జరగబోయేటటువంటి ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రెండవసారి పోటీ చేస్తున్నటువంటి మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిజిజేఎల్ఏ 475 అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సాయిలు, ఉపాధ్యక్షులు మల్లెపల్లి పూర్ణచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరేండ్లుగా విద్యారంగ సమస్యల పరిష్కారంలో ముందుండి నడివి స్తున్నటువంటి నర్సిరెడ్డికి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు తమ అమూల్యమైన మొదటి ఓటును నర్సిరెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

'సాగునీటి విడుదలలో ప్రజాప్రతినిధులు విఫలం'

నవతెలంగాణ-నూతనకల్

యాసంగి సీజన్ వరి సాగుకు ఎస్సారెస్పీ నీటి విడుదల చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని ఎడవెల్లి బయ్య మధు సరిత దంపతుల ముగ్గురు చిన్నారుల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ కెసిఆర్‌ను కాలేశ్వరం ప్రాజెక్టును బంధనం చేయడం కోసం సీఎం తుంగతుర్తి శాసనసభ సభ్యులు నీటి విడుదలలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల నాయకులు రేసు వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు ఇరగడంతో అతని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు నాయకులు తాటికొండ సీతయ్య, గుండ గాని రాములు, జడ్పీ పరమేష్, నర్సింగ్‌నాయక్, సురేందర్‌నాయక్, కనకటి లింగయ్య, పులుసు లింగమల్లయ్య, బాణాల సత్యనారాయణరెడ్డి, సాగర్, విజయకుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత అరెస్టు ... కుటుంబ సభ్యుల్లో ఆందోళన

నవతెలంగాణ-చండూరు



మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్‌ను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి తీసుకుపోవడం స్థానికంగా కలకలం రేపుతుంది. కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇంటికి వచ్చి తమను నిద్ర లేపారని, ఎవరు మీరు ఇంత రాత్రి ఎందుకు వచ్చారని ఎన్ని సార్లు అడిగినా చెప్పకుండా చివరకు నా భర్తను వాహనంలో ఎక్కించు కుంటూ మేము పోలీసులమని చెప్పారని భార్య సంతోష తెలిపారు. ఆయన అరెస్టు కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న మాట్లాడుతూ శేఖర్‌ని పోలీసులు ఎక్కడ దాచి పెట్టిన వెంటనే విడుదల చేయాలని లేక పోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఎస్ఐ వివరణ : దీనిపై స్థానిక ఎస్ఐ వెంకన్నను సంప్రదించగా అన్నపర్తి శేఖర్‌పై చండూరుకు చెందిన చిట్టిప్రోలుమహేశ్ తనను డబ్బుల విషయంలో అకారణంగా కొట్టారని, దూషించారని ఫిర్యాదు చేయడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

అక్రమ కేసులు, వేధింపులకు భయపడేది లేదు మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుతంగా ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులను వేధిస్తూ, అక్రమ కేసులు పెడితే భయపడే లేదని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నల్గొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివద్ధిని మరిచి వ్యక్తిగతంగా బీఆర్ఎస్ నాయకులపై కుట్రలకు తెరలేపారన్నారు. మంత్రి పదవి వస్తుందని ఊహించుకొని అది రాకపోవడంతో సహనం కోల్పోయి ఇష్టానుసారంగా రాజగోపాల్‌రెడ్డి ప్రవర్తిస్తున్నారని తెలిపారు. కొన్ని రోజులుగా గడ్డం పెంచుకొని తిరుగుతున్నాడన్నారు. కొన్ని రోజులు లుంగికట్టుకొని తిరుగుతున్నాడన్నారు. శాశ్వతంగా మంత్రి పదవి రాదని తెలిస్తే ఏమైతాడో అర్థం కావడం లేదని, ఆయన ప్రవర్తన ప్రజలకు అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.ఎన్నికల ముందు నోటికొచ్చిన హామీలిచ్చి, ఆ హామీలు నెరవేర్చమని అడిగితే అక్రమకేసులు పెడు తున్నారన్నారు. ఈ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే తప్పా? పాపమా? అని నిలదీశారు. మీ ఉడుత ఊపులకు, తాటాకు చప్పులకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భయపడరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న అన్నపర్తి శేఖర్ ను . అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. పోలీసులపై చట్టంపై తమకు గౌరవం ఉందని, శేఖర్‌కు న్యాయం జరిగే వరకు ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటరెడ్డి, మునగాల నారాయణరావు, పాటల వెంకన్న, ఎత్తపు మధుసూదన్‌రావు పాల్గొన్నారు.



కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

- మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ అన్నారు. సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెలుగుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లెపాక రాములను శుక్రవారం పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ కోసం పనిచేసే వారికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని, గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్ట పరచడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలమైందన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి ఉందని ప్రజలు గ్రహించారన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నూతనకల్ నాగారం మండలాల పార్టీ అధ్యక్షులు మల్లయ్య, ఉప్పలయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అష్టలక్ష్మీ మందిరం వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమం ఆవరణలోని శ్రీఅష్టలక్ష్మీ మందిరం వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండా శ్రీనివాస్, నరేందర్ తెలిపారు. తెల్లవారుజామున అమ్మవార్లకు అభిషేకాలు అనంతరం శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ ఉత్సవం, ఒడి బియ్యం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అన్న ప్రసాదాల పంపిణీ ఏర్పాటు చేశామన్నారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

చిన్నారులను ఆశీర్వదించిన బత్తులఉషయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శుక్రవారం శివకృష్ణ గార్డెన్లో జరిగిన మంద గోవర్ధన్ కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వడ్డే భూపాల్‌రెడ్డి బోడ స్వామి మంద లింగయ్య గద్దపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 11వ వార్డులోని శ్రీ మార్కండేయ దేవాలయం తూర్పు భాగంలో సీసీరోడ్డు నిర్మించాలని కోరుతూ దేవాలయ కమిటీ అధ్యక్షులు గోశిక నర్సింహ శుక్రవారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. రోడ్డు సౌకర్యం లేనందున దేవాలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సీసీరోడ్డు నిర్మించి సమస్య ను పరిష్కరించాలని కోరారు.


మల్టీ బ్రాండ్ ఆప్టికల్స్ షోరూం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడలో సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్‌ను శుక్రవారం డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ప్రాంత ప్రజలకు రేబాన్, క్రిజాల్, ఓటు, ఫాస్ట్రాక్ తదితర అంతర్జాతీయ కళ్ల జోళ్ళ బ్రాండ్‌లు అందుబాటులో తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. హుజూర్ నగర్ రోడ్డు లో తమ సొంత భవనంలోని కె.కె.ప్లాజాలో షేక్ కరీం, ఖాసీం బ్రదర్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్‌లో అన్ని రకాల కళ్ళ జోళ్ళను అతి తక్కువ ధరలకు అందించే ఉద్దేశంతో సిటీ ఆప్టికల్స్ ను ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్,లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి,కోదాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వీరారెడ్డి, బైరు భాస్కర్ గౌడ్, ఉట్కూరి సుధాకర్ పాల్గొన్నారు.

పుల్వామా అమరులకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ఘన నివాళి

నవతెలంగాన-చిట్యాల



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు పుల్వామా అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. 2019 ఫిబ్రవరి 14న శత్రు దేశంతో పోరాడి భారత భూభాగ ఔన్నత్యాన్ని చాటించి అమర వీరులకు ప్రత్యేక నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు భారత సైన్యం యొక్క గొప్పతనాన్ని చాటు చెప్పుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం ఎలాంటి అధికారిక లాంచనాలతో భారత అమరులైన వీర సైనికులకు ఎలా గౌరవిస్తుందో విద్యార్థులకు వివరిస్తూ తోటి విద్యార్థులు తమ యొక్క ప్రతిభను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణు గోపాల్‌రెడ్డి పాఠశాల ఏవో పోల గోవర్ధన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు.

లింగమంతుల జాతరకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఈనెల 16 నుంచి జరగనున్న లింగమంతుల స్వామి గంగమ్మ జాతరకు రావాలని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఆయన నివాసంలో దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ జాతరలు ప్రజల సుఖ సంతోషాలకు సామరస్యానికి నిదర్శనాలు అన్నారు జాతరకు వచ్చే వారికి వసతులు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నారపరెడ్డి, నిర్వహణ కమిటీ యాదవ సంఘం చైర్మన్ మద్దుల కృష్ణ యాదవ్, విన్నబోయిన రమేష్ యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.

'టీబీ లక్షణాలను గుర్తించాలి'

నవతెలంగాణ-మునగాల

టీబీ లక్షణాలను వెంటనే గుర్తించాలని రేపాల వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం తాడువాయిలో దృష్టి క్షయ రహిత నిక్షయ శివిర్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరపి లేని దగ్గు, జ్వరం, ఆయాసం, ఆకలి మందగించటం, బరువు కోల్పోవడం, వీటిలో ఎవైనా ఒకటి, రెండు లక్షణాలు కనిపిస్తే టిబి కేసులుగా అనుమానించ వచ్చన్నారు. నిర్లక్ష్యం చేస్తే సంవ త్సర కాలం15 నుండి 20 మందికి టిబి వ్యాధి అంటుకునే అవకా శం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించే మందులను ఆరు నెలలు పాటు వాడితే టిబి జబ్బు పూర్తిగా నయం అవుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణ అధికారి బి భాస్కర్ రాజు,ఎం ఎ ల్ హెచ్ పి డాక్టర్ వైష్ణవి, ఎస్టీ ఎస్ సుభాషిని, ఎస్టీ ఎస్ ఎల్ సైదులు, ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, టి బినోడల్ పర్సన్ రామకృష్ణ, ఎస్ సి డి నోడల్ పర్సన్ లింగయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

లతీఫ్ సాబ్ గుట్టపై ప్రమాదవశాత్తు మంటలు



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

లతీఫ్ సాబ్ గుట్టపై శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. గుట్ట ప్రాంతంలో గడ్డి ఎక్కువగా ఉండడంతో మంటలు విపరీతంగా చెలరేగాయి. ఈ విషయం తెలుసుకున్న నల్లగొండ డీఎస్పీ కే శివరామిరెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల హామీ మేరకు ఆటో కార్మికులకు కాంగ్రెస్ చేసిన వాగ్దానం ప్రకారం సంవత్సరానికి 12 వేలు చెల్లించాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నిరసన తెలియ చేయాలని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల ఫలితంగా అదాయాలు తగ్గితే, నేటి ప్రభుత్వం తీసుకొన్న చర్యల మూలంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్‌లలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించటం వలన ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అదాయాలు కోల్పోయి ఆటో నెలసరి వాయిదాలు చెల్లించలేక ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆటో కార్మికులను ఆదు కోవాలని పేర్కొన్నారు.

కనకదుర్గమ్మ ఆశీస్సులతో గ్రామం పచ్చగా ఉండాలి

నవతెలంగాణ-చిలుకూరు

కనకదుర్గమ్మ ఆశీస్సులతో గ్రామం పచ్చగా ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో కనకదుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్రిపోతుల గూడెం గ్రామంలో గత 40 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కనకదుర్గ మహొత్సవాలు జరుగుతున్నాయిన్నారు ఈ ఉత్సవాలు అన్ని పార్టీలకు అతీతంగా జరుగుతాయిన్నారు ఏ పార్టీ వారు ఆ పార్టీ వారిగా జరుపుకుంటున్నప్పటికీ గ్రామంలో నాటినుండి నేటి వరకు ఎటువంటి అగ్రైత్యాలకు గొడవలకు తావు లేకుండా జరుగుతున్నాయన్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సులతో గ్రామం పాడిపంటలతో కళకళలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, నాయకులు నంద్యాల రామిరెడ్డి, ధనుంజయ నాయుడు, ఉద్దండు నారాయణ, రెమిడియాల జయసుధరాజు, వెంకటయ్య కోటయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దాస్ సేవాసమితి ఆధ్వర్యంలో మైక్ సెట్ లు,ప్రింటర్లు అందజేత

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు శుక్రవారం నాడు దాస్ సేవా సమితి హైదరాబాద్ సహకారంతో గుండ్రంపల్లి, వెలిమినేడు, ఏపూరు గ్రామలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ లను ప్రింటర్ లను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకట్ రెడ్డి,వై నర్సిరెడ్డి కైజర్ సబిహ ఏపూర్ ఎమ్ పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య లకు అందజేశారు అనంతరము పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాస్ సేవా సమితి సేవలను అభినందించడం జరిగింది.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-మునుగోడు

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని చోల్లేడు గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆ గ్రామానికి చెందిన వంగూరి అంజయ్య తమ వ్యవసాయ బావి వద్ద తమకు ఉన్న పశువులను రోజువారిగాని మేతకు వదలగా ప్రమా దవశాత్తు విద్యుత్ షాక్ గురై ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. వ్యవసాయ సాగు చేసుకునే కాడెద్దు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నూరుగా రోదించారు. ట్రాన్స్ఫారం వద్ద ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు ఫినిషింగ్ ఏర్పాటు చేయకపోవడంతోనే విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష రూపాయలు నష్టం వాటిలిందని బాధిత రైతు తెలిపారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

వైభవంగా చక్రస్నాన ఘట్టం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ పరిధిలోని రామస్వామిగట్టు వద్ద ఉన్న సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం వైభవంగా చక్ర స్నాన ఘట్టం నిర్వహించారు. ఆలయం వద్ద ఉన్న కోనేరులో పూజారులు ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శాస్త్రవేత్తంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. సప్త స్వర భజన మండలి వారు పాడిన పాటలు ప్రేక్షకులను అలరించాయి వికాస తరంగణి మహిళలు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం గావించారు. కళాకారులు పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి యాగ్నికులు మోహన కృష్ణమాచార్యులు మురళీకృష్ణమాచార్యులు స్థానాచార్యులు దేవాలయ సిబ్బంది కళాకారులు భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని ప్రాథమిక పాఠశాల తుమ్మల పెన్‌పహాడ్‌లో స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు టి. రామయ్య మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా తయారవ్వాలని ప్రతి రోజు ఉపాధాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని కోరినారు. ప్రతి రోజు ఉదయం లేవగానే తల్లిదండ్రులకు నమస్కారం చేయాలని తెలియ చేశారు. స్వపరిపాలన సందర్భంగా కలెక్టరుగా మనోజ్ డీఈఓగా కార్తీక్, యంఈఓగా పవన్ గ్రామ సర్పంచిగా వీక్షిత ప్రధానోపాధ్యాయులుగా సాత్విక్, ఉపాధ్యాయులుగా అఖిల్, ప్రణిత చరణ్ శివకేశవ నాగాచారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిమ్మల శ్రీనివాస్ జయప్రద,షర్మిల, సునిత, మమత తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తాం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అవ సరమైన సౌకర్యాలను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ నకిరేకల్‌లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్సీయల్ పాఠశాలను ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్య ,భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు తమ పాఠశాలలో డ్రైనేజీ సమస్య ఉందని, అంతేకాక విద్యార్థినిలు బట్టలు ఉతుక్కునేందుకు వాష్ ఏరియా కావాలని ,అలాగే రెండు అదనపు తరగతి గదులు, లైబ్రరీ మంజూరు చేయాలని విన్నవించగా ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ డ్రైనేజీ సమస్యను, వాష్ ఏరియా సమస్యలను తక్షణమే పరి ష్కరించాలని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. లైబ్రరీ అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లో చేపడతామని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ ఉన్నారు.

20న చలో హైదరాబాద్

- కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 20 న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హామీల అమలుకై ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, చామల లింగారెడ్డి, మెడబోయిన సైదులు, తాటికొండ మల్లారెడ్డి, కుంచం వెంకటయ్య, యాకోబు, నెమ్మది శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నాగారం: 6 గ్యారెంటీలను అమలు చేయాలని ఫిబ్రవరి 20న చలో హైదరాబాదులో వేలాది మందితో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రాసి కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. అనంతరం చలో హైదరాబాద్ కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను కొంత మేరకే కాకుండా ఏడవ గ్యారంటీని కూడా తక్షణమే అమలు చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, యానాల సుధాకర్ రెడ్డి,, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు, జాజుల సామెలు, దంతోలు ధనుంజయ్య, నాతి ఉప్పల్లయ్యపడిశాల సంజవ,గాడుదల శ్రీను, పెరమాళ్ల జానీ, కడారి సైదులు, నాగిరెడ్డి, వేముల గణేష్, నాతి బాలరాజు పాల్గొన్నారు.

నూతనకల్ : కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన కారు గ్యారంటీల పథకాలను వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి అన్నారు . శుక్రవారం మండల పరిధిలో చిల్పకుంట్లలో ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే సభను జయప్రదం చేయాలని కోరుతూ సభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని 420(ఫోర్ ట్వంటీ) హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సినీయర్ నాయకులు మందడి భూపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, పులుసు క్రాంతికుమార్, జటంగి సతీష్, సైదులు, పులుసు రాములు, కూసు పరమేశు ,జటంగి లింగామల్లు, ముండ్ల మల్లయ్య, దగ్గల కిష్టయ్య, పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఆధారంగా అన్ని గ్రామాలలో అర్హత ఉన్న లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపిడిఓ లను ఆదేశించారు.శుక్రవారం ఆమె ఉదయాదీత్య భవన్ లో ఎంపీడీవోలతో నమూనా ఇందిరమ్మ గృహాల నిర్మాణం, గ్రామాల వారీగా అర్హులైన లబ్ధిదారుల జాబితా తయారు తదిత అంశాలపై సమీక్షించారు. ఈనెల 20 నాటికి అన్ని గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఆమె చెప్పారు. అలాగే ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాలలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాల్లో .. ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శుక్రవారం నార్కట్‌పల్లి మండలం ఎడవల్లి గ్రామానికి చెందిన మంద గోవర్ధన్ కుమార్తె కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో అదేవిధంగా మాండ్ర గ్రామానికి చెందిన మేడి స్వామి కుమార్తె కుమారుడిల నూతన పట్టువస్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో బంధుమిత్రులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు ముందస్తు చర్యలు



నవతెలంగాణ-గరిడేపల్లి

రానున్నది స్థానిక సంస్థల ఎన్నికల సమయమని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం కాబట్టి త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి అవకాశం ఉందని దీనికోసం ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలన్నీ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వ హించేందుకు అవసరమైన ముందస్తు చర్యలను చేపట్టాలని కోరారు. మొదట పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. పోలీస్ రికార్డులను కేసుల పురోగతలను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో హుజూర్నగర్ సిఐ చరమంద రాజు, గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అనుమతుల్లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రామ్మూర్తి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని చింత చెట్టు తండా గ్రామం నుంచి గ్రామానికి చెందిన రామావత్ లాలూ నాయక్ ట్రాక్టర్లో ఇసుకను తీసుకొని కొండమల్లేపల్లి పట్టణానికి తీసుకువస్తుండగా ఇతరులు ఇచ్చిన సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో వెళ్లి ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ట్రాక్టర్ నిర్వాకుడు లాలు పై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.